# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

మంగళవారం - 22 - ఏప్రిల్ - 2025 : పేజీలు 12


## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

ఎమ్మెల్యే టీటీడీ సభ్యులు ఎంఎస్ రాజు



**మడకశిర,ఏప్రిల్ 21, మనన్యూస్:** మడకశిర నియోజకవర్గంలో ఇటీవలే వివిధ ప్రమాదలకు గురై పలు రోగాలతో కార్పొరేట్ అస్పత్రులలో చికిత్సలు చేయించుకున్న హార్థికస్తోమత లేని బాధిత కుటుంబాలకు సిఎం సహాయనిధి ద్వారా చెక్కులు పంపిణి చేసినట్లు ఎమ్మెల్యే,

మిగతా 2లో

# ప్రజల నుండి వచ్చే అర్జీలకు జిల్లా అధికారులు సానుకూలంగా స్పందించాలి



- నాణ్యమైన పరిష్కార మార్గాన్ని చూపాలి..జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
- మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం హర్షణీయం..
- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ.
- రాప్తాడు మండల ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ
- అనంత ఆణిముత్యాల ఎడ్యుకేషన్ సొసైటీకి రూ.1,34,116 మెగా చెక్ అందించిన జిల్లాకలెక్టర్
- అనంత ఆణిముత్యాల ఎడ్యుకేషన్ సొసైటీకి కలెక్టర్ రు.10వేల విరాళం

ప్రజల నుండి వచ్చే అర్జీలకు జిల్లా అధికారులు సానుకూలంగా స్పందించి, నాణ్యమైన పరిష్కార మార్గాన్ని చూపాలని జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశించారు. రాప్తాడు మండల పరిధిలోని ప్రసన్నాయునపల్లి గ్రామం వద్దనున్న ఆర్.జె.సి కల్యాణ మండపంలో సోమవారం రాప్తాడు మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తో కలిసి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పాల్గొని ప్రజల నుంచి 407 అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తీసుకువచ్చారన్నారు. ఎటువంటి సమస్యలు లేకుండా అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నుండి వచ్చే అర్జీలకు జిల్లా అధికారులు సానుకూలంగా స్పందించి నాణ్యమైన పరిష్కార మార్గాన్ని చూపాలన్నారు. జిల్లా కేంద్రంతోపాటు నియోజకవర్గాలలోని మండలాల్లో కూడా పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా రాప్తాడు మండల పరిధిలో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అర్జీలలో క్లుప్తంగా సమస్యను తెలియజేయాలన్నారు. సమగ్రంగా అర్జీ అందిస్తే వాటిని పరిష్కరించేందుకు తాము చర్యలు తీసుకుంటామన్నారు.





**అనంతపురం, ఏప్రిల్ 21 మనంన్యూస్ ప్రతినిధి :** పీపుల్స్ ఫస్ట్ అని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో గతంలో చాలామంది కలెక్టర్ ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయడం, మెసేజ్ లు చేయడం జరిగేవన్నారు. సమస్యలను పరిష్కరించేందుకు కొన్ని ఇబ్బందులతో పాటు జాప్యం జరిగేదన్నారు. అందువల్ల సోషల్ మీడియా ఒక టీమును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఒక కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటి ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు తాము కృషి చేస్తున్నామన్నారు. ఇందుకు మంచి స్పందన వచ్చిందని తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలు ప్రజల నుంచి రావడం జరుగుతున్నదని, వచ్చిన సమస్యలను కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా రీచ్ అవుట్ అయ్యి ఆయా శాఖలకు సమస్యను తెలియజేస్తారన్నారు. వాటిని ఆయా శాఖల అధికారులు చూసి వాటికి సంబంధించిన నివేదికలను, చర్యలను, ఫోటోల ఆధారంగా తయారుచేసి తిరిగి పంపడం జరుగుతున్నదని తెలిపారు. ఈ విషయమై జిల్లాలోని అధికారులు మంచి స్పందనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు కలెక్టర్ అభినందించారు. పరిష్కరించిన అంశాలను పోస్ట్ చేయడం జరుగుతున్నదని, అలాగే వారు స్పందిస్తున్నారన్నారు. ప్రజల నుండి వచ్చే అర్జీలను, సమస్యలను జిల్లా అధికారులు సానుకూలంగా స్పందించాలని, చాలాకాలంగా పెండింగులో ఉన్న అర్జీలను, సమస్యలను పరిష్కరించాలన్నారు. జిల్లా అధికారులందరూ టూర్ డైరీలను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపాలన్నారు. ఈనెల 23న జిల్లాస్థాయిలో

మిగతా 2లో

## లక్ష్య, చిత్తశుద్ధితోనే మంచి జీవితం

కళాశాల విద్యార్థులకు ప్రభుత్వ విప్ కాలవ ఉద్బోధ



**రాయదుర్గం ఏప్రిల్ 21 మనంన్యూస్ :** లక్ష్య, చిత్తశుద్ధితో సమాజంలో మంచి జీవితాన్ని అనుభవించగలరని విద్యార్థి లోకానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీని వాసులు ఉద్బోధించారు. రాయదుర్గంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల 44వ వార్షికోత్సవం సోమవారం కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సభలో కాలవమాట్లాడుతూ విద్యార్థులపై తల్లి తండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని విద్యాలయాలకు పంపుతారన్నారు. సమాజంలో అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని, గొప్ప వ్యక్తులుగా పేరు ప్రఖ్యా తులు గడించాలని ఆశిస్తారన్నారు. వారి ఆశయా లు నెరవేర్చాలంటే... వ్యక్తిగత క్రమశిక్షణ చాలా అవసరమని వివరించారు. చిన్నప్పటినుండేఎవరైతే సమాజంలో తాము ఒకరిమనే భావనతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తారో చక్కగా రాణించగలుగుతా రన్నారు. విద్యా బుద్దులపట్ల శ్రద్దా శక్తులు చూపడంతో పాటు సామాజిక స్పృహ అలవర్చుకోవలన్నారు. మనిషి సంఘజీవని, సమాజంలో

మిగతా 2లో

## ఫిర్యాదుదారులకు న్యాయం జరిగే విధంగా చూస్తాం

జిల్లా ఎస్పీ వి.రత్న




**పుట్టపర్తి ఏప్రిల్ 21 మనంన్యూస్ :** ఫిర్యాదులపై చట్టపరిధిలో విచారణ జరిపి తగు సమయంలో బాధితులకు న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో పాల్గొని 70, ,ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో చట్ట ప్రకారం విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.చట్ట పరిధిలో చట్టపరంగా

మిగతా 2లో

## అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

- పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 304 ప్రజల నుంచి అర్జీలు స్వీకరించాం
- లక్ష్యాలకు అనుగుణంగా అధికారుల పని చేయాలి
- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్




**పుట్టపర్తి, ఏప్రిల్21 మనంన్యూస్ :** ప్రజా సమస్య పరిష్కార వేది క'లో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. శ్రీ సత్య సాయి జిల్లాలోని కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్‌లో అమలలో భాగంగా పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 304అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయసారథి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి,పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, డి ఆర్ డి ఏ పిడి నరసయ్య వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని



మిగతా 12లో

# ఫిర్యాదుదారులకు న్యాయం జరిగే విధంగా చూస్తాం

ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పీ ఆదేశించారు. ఈ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యాక్రమంలో కుటుంబ కలహాలు భూ సమస్యలు , సైబర్ మోసాలు ,ఉదోగం ఇప్పిస్తానని మోసాలు,ఆస్థిపంపకాలలువంటివాటిపైఫిర్యాదులుఅందజేశారు. ఈ కార్యక్రమంలోఎస్పీతోపాటు, మహిళా పిఎస్ డిఎస్పి ఆదినారాయణ, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



# లక్ష్య, చిత్తశుద్ధితోనే మంచి జీవితం



ప్రతి ఒక్కరితో కలసిమెలసి జీవించాలన్నారు. విశాలమైన దృక్పథంతో సమాజ బాగోగుల్లో భాగస్వాములు కావాలన్నారు. అప్పుడే ఆలోచన శక్తిలో మార్పు తో కేవలం మనకోసమనే... కాకుండా సమాజ బాగుకోసం పని చేయగలగు తామన్నారు. అదే సంపూర్ణమైన జీవితమని ప్రభోదించారు. ఇటీవల స్మార్ట్ ఫోన్, టి వి లకు యువత ఎక్కువ ఆకర్షితులై జీవితాన్ని నాశనం చేసుకొం టుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. మరే ముఖ్యంగా సీరియల్స్, సోషల్ మీడియాతో కాలక్షేపం చేస్తూ ఎక్కువ సమయం వృథా చేస్తున్నారన్నారు. మీ బంగారు భవిష్యత్తుకు అవి ఏవిధంగాను ప్రయోజనం కాదన్న విషయాన్ని యువత, విద్యార్థులు గుర్తించాలని సూచించారు. సమాజ శ్రేయస్సే లక్ష్యంగా క్రమ శిక్షణతో నిత్యం పనిచేస్తూ వెళితే ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. జీవితాన్ని మలుపుతిప్పే కీలకమైన దశలో క్షణికావేశాలకు పోకుండా ప్రశాంతంగా ఆలోచించాలన్నారు. సమాజ శ్రేయస్సు కోరే ఉత్తమ పౌరులుగా జీవితంలో రాణించాలని ఆకాంక్షించారు. డిగ్రీ కళాశాల అభివృద్ధికి ఎప్పుడు తనవంతు సహకారం ఉంటుందన్నారు. అనంతపురం ఎంపీ గా పనిచేసిన మొదట్లోనే అదనపు భవనాలకు,, తరువాత రాయదుర్గం ఎమ్మెల్యేగా ఎంపికైన తరువాత అదనపు గదులు, ఇండోర్ స్టేడియం, సిమెంట్ రోడ్, ఇతరత్రా అభివృద్ధి పనులు చేశానన్నరు. రెండోసారి రాయదుర్గం శాసనసభ్యులుగా ఎంపికైన తరుపున అవసరమైన అదనపు సౌకర్యాల కల్పన కొసం విద్యాశాఖా మంత్రి నారా లోకేష్, పిఎస్ కోనా శశిధర్ దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. దశలవారీగా వివిధ రకాల అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టడానికి హామీనిచారన్నారు. పదవీ విరమన పొందిన కళాశాల ప్రధాన అధ్యాపకులు కళాశాల అభివృద్ధి పై తగిన సూచనలు ఇవాలని కోరారు. అందరం కలిసి ఈ కళాశాలను మరింత అభివృద్ధి వైపుకు తీసుకెళదామన్నారు. కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో మెరుగైన ఫలితాలు పొందిన విద్యార్థినీ, విద్యార్థులకు కాలవ చేతుల మీదుగా బహుమతులు, మెమోంటోలు అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరామ్మూర్తి, స్థానిక నేతలు మంజునాథ్ గాడ్, రాజు, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

టీటీడీపాలకమండలిసభ్యులు ఎంఎస్ రాజు తెలిపారు. మడకశిర పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో సోమవారం ఎమ్మెల్యే తో పాటు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి,రాష్ట్ర కుంచిటివక్కలిగా సాధికారత సమితి కన్వీనర్ విఎం పాండురంగప్ప తదితరులు కలసి సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చాలు ఈ ప్రాంత పేద ప్రజలకు ఎంతో దైర్యం వస్తుందన్నారు. గతంలో కూడా టిడిపి అధికారంలో ఉండగా రాష్ట్రంలో డక్కడ కూడా లేనివిదంగా మడకశిర నియోజక వర్గంనకు సిఎం సహాయ నిది ద్వారా కోట్లాది రూపాయల చెక్కులను బాధిత కుటుంబాలకు పంపిణి చేసిన విషయం తెల్సిందేనన్నారు. ప్రస్తుతం కూడా అదే రీతిలో మడకశిరకు సిఎం సహాయనిది చెక్కులు మంజూరుకు తమవంతు బాధ్యతగా కృషి చేస్తామని ఎమ్మెల్యే రాజు భోరోసానిచ్చారు. 9 మందికి గాను రూ నాలుగు లక్షల ఐదు వేలు చెక్కులు పంపిణి చేసారు. సిఎం సహాయ నిది ద్వారా చెక్కులు పొందిన బాధితకుటుంబాలు సిఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యేతో పాటు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు,లక్ష్మీ నారాయణ, కౌన్సిలర్లు అన్ని అనుబంధ సంఘాల నాయకులు,లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నుండి వచ్చే అర్జీలకు జిల్లా అధికారులు సానుకూలంగా స్పందించాలి



'పోషణ పక్వాడ' కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. వారంలో ఒకరోజు అంగన్ వాడి కేంద్రాన్ని పర్యవేక్షించాలని, అంగన్వాడీ కేంద్రాన్ని పర్వక్షించే ప్రొఫార్మాను నియోజకవర్గ ప్రత్యేక అధికారికి పంపాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. ప్రతి పంచాయతీ, వార్డులో ప్రతిరోజు శానిటేషన్ కు సంబంధించిన పనులను పూర్తి చేయాలన్నారు. వచ్చే శనివారం మున్సిపల్ కమిషనర్లు, శానిటేషన్ సిబ్బంది, కమ్యూనిటీ సెక్రటరీలతో డోర్ టు డోర్ కలెక్షన్, ప్రాసెసింగ్, కావలసిన ఇక్విప్మెంట్, ఫండ్స్ తదితర అంశాలపై సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. నివేదికలు తయారు చేసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. నగర పాలక సంస్థ, మున్సిపాలిటీ పరిధిలో గతంలో ఆర్ఆర్ఆర్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, అవి చాలా చోట్ల పనిచేయడం లేదన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దానిని పనిచేసే విధంగా చూడాలన్నారు. కార్పొరేషన్, మున్సిపాలిటీ పరిధిలో కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ లకు స్వచ్ఛ భారత్ మిషన్ లో మాట్లాడడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో ఎలక్ట్రానిక్ డిస్ప్లే బోర్డును సెంట్రల్ ఫండ్స్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా అన్ని మున్సిపల్ పరిధిలో ఇలాంటి ఎలక్ట్రానిక్ డిస్ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. వీటిలో రాగల 24 గంటల్లో వాతావరణ పరిస్థితులను, ప్రభుత్వ పథకాల వీడియోలను, పోస్టర్లను ప్రదర్శించవచ్చన్నారు. వీటిని వెంటనే ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్, శక్తి యాప్ కు సంబంధించి డోర్ టు డోర్ సర్వే నిర్వహించాలని, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తమ తమ ప్రాంతాలలో హోర్డింగులు పెట్టాలన్నారు. ఇప్పటికే పోస్టర్లను ఇవ్వడం జరిగిందని, అలాగే కరపత్రాలు ఇంటింటికి చేరే విధంగా చూడాలన్నారు.

మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం హర్షణీయం...రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ.

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ.. రాప్తాడు నియోజకవర్గంకు చెందిన ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రాప్తాడు మండల పరిధిలో నిర్వహించడం సంతోషదాయ కమన్నారు. ఈ కార్యక్రమానికి రాప్తాడు నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను తెలియజేయడం జరిగిందన్నారు. వీటిలో భూ సమస్యలు, నీటి సమస్యలు, పింఛన్ కావాలని, ఇండ్ల పట్టాలు, రేషన్ కార్డులు, ఇండ్లు కావాలని, ఇలా పలు రకాల సమస్యలతో ప్రజలు అర్జీలు సమర్పించారన్నారు. వాటిని జిల్లా కలెక్టర్ తో మాట్లాడి కొన్ని సమస్యలను పరిష్కరించే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే మిగిలిన సమస్యలను కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అనంత ఆణిముత్యాల ఎడ్యుకేషన్ సొసైటీకి రూ. 1,34,116 మెగా చెక్‌ను అందజేసిన జిల్లా కలెక్టర్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ.

అనంతపురం ఉమ్మడి జిల్లాలో 2009 సంవత్సరంలో నిరుపేద విద్యార్థుల సహాయార్థం అప్పుడున్న జిల్లా కలెక్టర్ అనంత ఆణిముత్యాలు ఎడ్యుకేషనల్ సొసైటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అప్పట్లో సిఎస్ఆర్ ఫండ్స్, కార్పొరేట్ ఫండ్స్,జిల్లా అధికారులు, ఉద్యోగులు విరాళాలతో దాదాపు అప్పటికే రు. 54 లక్షలు ఉండేదన్నారు. మధ్యలో కొంతమంది పేద విద్యార్థులకు సహాయం చేసిన తర్వాత కొంత మొత్తంలో డిపాజిట్ గా నిల్వ ఉన్నదని, ఇది ఏర్పాటు చేసినప్పుడు కొన్ని రోజులు చాలా బాగా జరిగిందన్నారు. గత ఏడు సంవత్సరాల నుండి ఈ అకౌంట్ ఇనాక్టివేట్ అయిందన్నారు. దీనిని ఇప్పుడు ఆక్టివేట్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో ఏడుగురు విద్యార్థినీ విద్యార్థులు ఇప్పటికే లబ్ధి పొందడం జరిగిందన్నారు. గతంలో దీనిని కలెక్టర్,ఉమ్మడి జిల్లాలోని ఉద్యోగుల నుండి విరాళాలు సేకరించడం జరిగిందన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలనే ఉద్దేశంతో దీనిని పునరుద్దరించడానికి జిల్లా కలెక్టర్ చైర్మన్ గాను, జాయింట్ కలెక్టర్ సెక్రటరీగా, కలెక్టరేట్ ఏ.ఓ ట్రెజరర్, కన్వీనర్ గా కొనసాగుతారన్నారు. నోడల్ అధికారిగా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి కొనసాగుతారన్నారు. ఈ అనంత ఆణిముత్యాలు కార్యక్రమంకు సంబంధించి విరాళాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి తన వంతు సహాయంగా రు. 10 వేలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లాలోని అధికారులు అందరూ తమ వంతు సహాయం అందించాలని కలెక్టర్ కోరారు. పేదరికంలో ఉన్న విద్యార్థినీ విద్యార్థులకు కోచింగులు, కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలలో విద్యను అభ్యసించడానికి ఈ అనంత ఆణిముత్యాల కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. గత కొంతకాలంగా దీనికి సంబంధించి నిధులు ఉన్నప్పటికీ లబ్ధిదారులను గుర్తించకపోవడం, అకౌంటును వినియోగించక పోవడం వలన అకౌంట్ ఇనాక్టివేట్ అయ్యిందన్నారు. తిరిగి ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలనే ఉద్దేశంతో ఈ అకౌంట్ ను ఆక్టివేట్ చేసి, విరాళాలను సేకరించి, కమిటీ ద్వారా లబ్ధిదారులను గుర్తించడం జరిగిందన్నారు. కమిటీ ద్వారా నిర్ణయం తీసుకొని నెలలో మొదటి శుక్రవారం అనంత ఆణిముత్యాల కార్యక్రమం ద్వారా పంపిణీ చేయాలన్న ఉద్దేశంతో ఒక ఏడాది పాటు షెడ్యూల్ కూడా విడుదల చేయడం జరిగిందన్నారు. అనంత ఆణి ముత్యాలు ఎడ్యుకేషన్ సొసైటీ విరాళాలను డిస్ట్రిక్ట్ కలెక్టర్,అనంతపురము, అకౌంట్ నెంబర్: 1429 1001 1001 235,.. ఐ.ఎఫ్.సి.కోడ్: యు.బి. ఐ.ఎన్. 0814296కు ఫోన్ పే ద్వారా కానీ గూగుల్ పే ద్వారా కానీ చెల్లించి, రసీదులను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పొందాలన్నారు. దీనికి సంబంధించి ప్రతి పైసాకు లెక్క చూపే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. దీనికి సంబంధించిన అకౌంట్ నెంబర్ ను జిల్లా అధికారుల వాట్సప్ గ్రూప్ లో పంపడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, మల్లికార్జున,రామ్మోహన్,ఆర్డీవోకేశవనాయుడు, డిపిఓ నాగరాజు నాయుడు, జడ్పి సిఈఓ రామచంద్ర రెడ్డి, సర్వే ఏడి రూప్ల నాయక్, డిఎంహెచ్ఓ డా. ఈబి.దేవి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డిటిడబ్ల్యువో రామాంజ నేయులు, డిఈఓ ప్రసాద్ బాబు, డిటిసి వీర్రాజు, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా. పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి. తిమ్మప్ప, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డ్వామా పిడి సలిం భాష, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్సీ శేషాద్రి శేఖర్, డిఎం సివిల్ సప్లై అధికారి రమేష్ రెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, ఎస్డిఎస్పిడి నాగమణి, జిల్లా రిజిస్టర్ భార్గవ్, జిల్లా ఉపాధి కల్పన అధికారి కల్యాణి, మార్కెటింగ్ యాడ్ పిడి సత్యనారాయణ చౌదరి, రాప్తాడు తహసీల్దార్ పి. విజయ కుమారి, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ప్రసన్నాయనపల్లి గ్రామ సర్పంచ్ శశికళ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బొంతలపల్లి గ్రామంలో భూ కబ్జాలకు పాల్పడుతున్న బకాసురులు

- గ్రీవెన్స్ కార్యక్రమంలో తహాశీల్దార్‌కు అర్జీ ఇచ్చిన ప్రజాసంఘాల నాయకులు - కబ్జాకు పాల్పడుతున్న వారిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలి



**తనకల్లు, ఏప్రిల్ 21 మనంన్యూస్ :** బొంతలపల్లి రెవిన్యూ గ్రామంలోని చిత్తూరు జిల్లా ములకలచెరువు పట్టణానికి ఆనుకొని ఉన్న కోట్ల రూపాయలు విలువ చేస్తే ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకుంటూ ఎవరికి ఏమి తెలియనట్లుగా కొంతమంది బడా నాయకులు అండదండలతో కబ్జాదారులు రెచ్చిపోతున్నారని వాటిని అడ్డుకోవాలని సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా ప్రజా సంఘాల నాయకులు, మరియు కొంతమంది పత్రికా సోదరులు తహసిల్దార్ శోబా సువర్ణమ్మకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా బార్డర్ కు ఆనుకుని బొంతలపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతుందని వాటిలో ముఖ్యంగా ప్రభుత్వ గురుకుల పాఠశాల వెనక ఉన్న సర్వేనెంబర్ 9లో అటు పక్కనే ఆనుకుని ఉన్న పట్టాదారుడు ప్రభుత్వ భూమికి సంబంధించినటువంటి రాళ్ల గుట్టను ను సైతం పెకలించి కబ్జా చేయాలని చూస్తున్నారని, అందులో గతంలో కూడా విలేకరులకు సంబంధించి ఇంటి పట్టాలు కోసం రాళ్లను కూడా నాటడం జరిగిందని, అవి ఏమి పట్టకుండా కబ్జా చేయాలనీ చూస్తున్నారని, వెంటనే ప్రభుత్వ భూమిని కాపాడాలని, పట్టాదారునికి కూడా మెమో ఇచ్చి వారి పైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకుడు తోపు పారేసు, పత్రికా సోదరులు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండకమార్ల రెడ్డిభాష, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, మస్తాన్, గయజ్ బాషా, మహేష్ రెడ్డి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ కాదు ఇది - కోతల డిఎస్సీ: చంద్రశేఖర్ యాదవ్



**అనంతపురం ఏప్రిల్ 21 మనంన్యూస్ :** కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ పేరిట విడుదల చేసిన డీఎస్సీ కోతల డీఎస్సీ అని వైఎస్ఆర్ విద్యార్థి విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ విమర్శించారు. సోమవారంఅనంతపురం నగరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మొదటి సంతకం వాయిదా వేస్తూ 11 నెలల తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. టీచర్ పోస్టుల నియామక ప్రక్రియపై నిర్దిష్ట ప్రణాళిక లేకుండా లక్షలాదిమంది అభ్యర్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడుతుందని విమర్శించారు. ఉపాధ్యాయ పోస్టులు భర్తీలు ఉమ్మడి అనంతపురం జిల్లాకు కూటమి ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని తెలిపారు. ఎస్జీటీ పోస్టుల విషయంలో నిరుద్యోగులను మోసం చేశారన్నారు,ఎప్పటినుంచో డిఎస్సీ కోసం ఎదురుచూస్తున్న వారు లక్షలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకుంటున్నారని,తీరా నోటిఫికేషన్ వచ్చాక చూస్తే ఎస్జిటి పోస్టులు నామ మాత్రంగా ఉన్నాయన్నారు. పోస్టు పెంచాలని అయన డిమాండ్ చేశారు.తొలి సంతకంతోనే జిల్లాకు తీవ్రని అన్యాయం చేశారని నిరుద్యోగులు వంచించడం తగదని ఉమ్మడి జిల్లాకు 202 ఎస్జిటి పోస్టులు 811 పోస్టులు ఏంటని నామమాత్రంగా వివిధ కేటగిరీ పోస్టులు కేటాయించారని పేర్కొన్నారు. 24 వేల మందికి పైగా అభ్యర్థులు ఉండగా 202 పోస్టులు ఇవ్వడం ఏంటని గత ప్రభుత్వంలో ప్రకటించిన డీఎస్సీ లోనే ఉమ్మడి జిల్లాకు 183 ఎస్జీటీ పోస్టులను చూపించారన్నారు,ఇప్పుడు అదనంగా 19 పోస్టులు మాత్రమే కలిపారన్నారు. నిరుద్యోగులు వేలాది మంది ఉంటే తూతూ మంత్రంగా పోస్టులు భర్తీ చేస్తున్నారంటూ అప్పట్లో విమర్శలకు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తను అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీ పేరుతో వేలాది పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన విషయం మరచి అధికారంలోకి రాగానే ప్రభుత్వం ప్రకటించిన నోటిఫికేషన్ రద్దుచేసి మెగా డీఎస్సీ ఫైల్ పై సంతకం చేసి ఆయన 11 నెలలు తర్వాత అభ్యర్థులకి నోటిఫికేషన్ ఇచ్చారు, అయినా పోస్టుల సంఖ్య పెంచకుండా నిరుద్యోగులను తీవ్రంగా మోసం చేసారన్నారు. ఉపాధ్యాయ అభ్యర్థులలో ఆశలు గుప్పించి అధికారం చేపట్టాక 16,347 డిఎస్సి పోస్టుల భర్తీ ఫైలుపై తొలి సంతకం చేసిన 11 నెలలు గడిచిన తర్వాత వాటికి మోక్షం కల్పించారు అన్నారు. అప్పటి వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఇంతకన్నా ఎక్కువ పోస్టులు ఇచ్చిన ఘనత ఒక్క వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గుర్తు చేశారు, 1998 డీఎస్సీ కి సంబంధించి 4059 పోస్టులు 2008 డీఎస్సీ కి సంబంధించి 2193 పోస్టులు 2018 డీఎస్సీ కి సంబంధించి 6954 పోస్టులు 2019 స్పెషల్ డిఎస్సి కి సంబంధించి 602 పోస్టులు కేబి జీబి రెగ్యులర్ పోస్టులు 1200 పూర్తి చేసి 2024 సంబంధించి డీఎస్సీ 6100 పోస్టులకి నోటిఫికేషన్ ఇచ్చిన విషయాన్నీ అయన గుర్తు చేసారు. ఇది మెగా డీఎస్సీ కాదు దగా డిఎస్సి అని ఆయన కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. గతేడాది జూన్ 14న కూటమి ప్రభుత్వం తొలి క్యాబినెట్ సమావేశంలో మెగా డీఎస్సీ కింద 16,347 పోస్టుల భర్తీ ఫైలుపై సంతకం చేశారు వెంటనే నోటిఫికేషన్ జారీ చేస్తాం అని వెంటనే పరీక్ష నిర్వహించి నియామకాలు పూర్తి చేస్తామని కూడా ప్రభుత్వం డీఎస్సీ అభ్యర్థులను నమ్మించింది 52 రోజుల్లోనే టెట్ నిర్వహించిన తర్వాత మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని చెప్పారు. అంతకుముందు వైఎస్ జగన్ ప్రభుత్వం నిర్వహించిన టెట్ పరీక్షకు సంబంధించిన ఫలితాలు కూడా అదే జూన్ లో వెలువడిన విషయం తెలిసినదే ఈ తరుణంలో మళ్లీ టెట్ నిర్వహించాలని కూటమి ప్రభుత్వం సాకులు చెప్పడం పెద్ద మోసమని తరువాత కూటమి ప్రభుత్వం నవంబర్4వతేదీన ఫలితాలు విడుదల చేసిన సందర్భంగా నవంబర్ 6 మెగా డీఎస్సీ నోటిఫికేషన్ అన్నారు నవంబర్ 5వ తేదీన ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణలపై ఓ వ్యక్తితో కోర్టో పిటిషన్ వేయించారు కోర్టులో కేసు పెండింగ్లో ఉన్నందున వర్గీకరణ బిల్లు ఆమోదం తర్వాతే డీఎస్సీ అంటూ ప్రభుత్వం మళ్ళీ మాట మార్చింది ఈ నేపథ్యంలో ఇప్పుడు చంద్రబాబు పుట్టినరోజు కానుకంటూ నోటిఫికేషన్ ఇచ్చారని చెప్పారు ఎస్సీ వర్గీకరణ ఆర్డినేన్సో సందేహాలను నివృత్తి చేయకపోవడం వల్ల దాని ప్రభావం డీఎస్సీ మీద పడుతుందన్నారు గ్రామంలో ఏర్పడే ఖాళీల సంగతి ఏంటో నిలదీశారు 11 నెలల కిందట 16347 పోస్టులకు కేబినెట్లో సంతకం చేసి నేటికీ అన్ని పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ సుల్తాన్ అద్దాం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బుటకపు హామీలతో తిమ్మిని బొమ్మి చేయాలని చూస్తున్నదని డీఎస్సీ అభ్యర్థులకి ఉన్న గందరగోళ్లన్ని తెరదించాలని అనంతపురం జిల్లాకు పోస్టులు పెంచాలని 1998 డీఎస్సీ అభ్యర్థుల లాగా ఇపుడు డీఎస్సీ ని కూడా చేయకూడదని అలా చేయాలనే ఆలోచన మీలో ఉంటే వైఎస్సార్ విద్యార్థి విభాగంలో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలియజేశారు నగర అధ్యక్షుడు కైలాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తొలి సంతకంతో మోసం చేయాలని చూస్తుందని డీఎస్సి అభ్యర్థుల ఖాళీలు అధికంగా ఉన్న తక్కువగా ఉన్నట్టు చూపించి 11 నెలల కిందట ఒకటే పోస్టులు ఇప్పుడు ఒకటే పోస్టులు ఉన్నాయంటూ డీఎస్సీ అభ్యర్థులను మోసం చేస్తుందని బర్తడే లకు పెళ్లిళ్ల రోజులకు పోస్టులు వదిలే మీరు కనీసం మంత్రి నారా లోకేష్ గారి పెళ్లి రోజుకైనాతల్లికి వందనం ఇవ్వాలని గతంలో మీరు చెప్పిన విధంగా జనవరి ఒకటవ తేదీన ఉద్యోగాల క్యాలెండర్ విడుదల చేయాలని తెలియజేశారు కార్యక్రమంలో ఐటీ విభాగంనగరఅధ్యక్షులుమల్లెల పవన్,మంజునాథ్ రెడ్డి, జగదీష్, జశ్వంత్ రెడ్డి,నరేంద్ర రెడ్డి,వేణు,సమీర్, రవితేజ, ఉదయ్,జీవన్,బాషా,రాహుల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు

- డీఎస్సీ అభ్యర్థులపై కూటమి ప్రభుత్వం కక్ష
- కనీసం మార్కుల శాతం పెట్టడం దేనికి సంకేతం?
- ఇంటర్ అర్హతతో రాసే ఎస్జీటీ పోస్టులకు నిబంధనలు ఎందుకు?
- డీఎస్సీ అభ్యర్థుల ఆశలపై నీళ్లు చల్లిన కూటమీ ప్రభుత్వం
- కాంట్రాక్టు టీచర్లుగా పనిచేస్తున్న వారికి వెయిటేజ్ ఇవ్వకుండా సర్కారు మోసం!
- 27,333 పోస్టులు ఖాళీలుంటే కేవలం 16,347 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం ఏంటి?
- పోస్టుల విషయంలో కరువు జిల్లా అనంతపురంపై కక్షచూపిన కూటమి సర్కార్
- స్కూల్ అసిస్టెంట్లకు సంబంధించి సిలబస్లో పాత విధానం కాకుండా మార్పు ప్రక్రియ ఎందుకు చేసారు?
- అనంతపురం జిల్లాలో 24 వేల మందికిపైగా అభ్యర్థులు ఉంటే 202 ఎస్జీటీ పోస్టులు కేటాయించడం ఏంటి?
- 15000 పోస్టులు పూర్తి చేసి 6100 పోస్టులకి నోటిఫికేషన్ ఇచ్చి మొతంగా 21,108 పోస్టులు ఇచ్చిన ఘనత వైస్ జగన్ మోహన్ రెడ్డి దే!

# కూటమి ప్రభుత్వం మాటలు కాదు చేతల ప్రభుత్వం...

### రాష్ట్ర చరిత్రలో 1.80 లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది





**సోమందేపల్లి టౌన్ ఏప్రిల్ 21 మనం న్యూస్ :** కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని ఇది చేతుల ప్రభుత్వం అని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మాత్యులు సవితమ్మ తెలిపారు. సోమందేపల్లి మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటం కు డీఎస్సీ అభ్యర్థులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ విద్యా రంగంలో అనేక సంస్థలకు మంత్రి లోకేష్ స్వీకారం చుట్టా రన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని,ఈ విద్యా సంవత్సరంకు ముందుగానే డీఎస్సీ నిర్వహించి 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామ న్నారు.డీఎస్సీ అంటే చంద్రబాబు, చంద్ర బాబు అంటే డిఎస్సీ .అని రాష్ట్ర చరిత్రలో 1.80 లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి తొలి సంతకం చేశారని తెలిపారు .గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నికలకు మూడు నెలల ముందు డీఎస్సీ నోటిఫికేషన్ అంటూ హడావిడి చేసి నిరుద్యోగులను దగా చేశారన్నారు. ఇప్పటికే 26 జిల్లాల్లోనూ ఉచిత డిఎస్సి కోచింగ్ సెంటర్లు నిర్వహించామని తెలిపారు. ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ విధానం తెచ్చింది కూడా టిడిపి ప్రభుత్వమని, వైసీపీ ప్రభుత్వంలో ఉపాధ్యాయులను బార్లు, బ్రాందీ షాపుల దగ్గర కాపలా పెట్టారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ అభ్యర్థులు, హిందూ పురం పార్లమెంటు టిడిపి కార్యవర్గ సభ్యులు నీరు గంటి చంద్రశేఖర్ పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పంచాయతీ వారిగా సమీక్ష...

మండలంలోని మాగే చెరువు, జూలకుంట, కేతగాని చెరువు, ఈదుల బలాపురం పంచాయతీ లకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలతో గ్రామంలో నెలకొన్న సమస్యలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పంచాయతీల వారు పలు సమస్యలను మంత్రి దృష్టికితీసుకురాగా అధికారులతో మాట్లాడి త్వరగా పరిష్కరిస్తానని మంత్రి తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలనిసూచించారు.పార్టీఆదేశాను సారం అన్నికమిటీలనుత్వరగాపూర్తిచేయాలని, నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని కోరారు.

# మారూరులో భూ సమస్యలు పరిష్కరించాలి

### - గ్రీవెన్స్‌లో రైతులు విన్నపం

**రాప్తాడు, ఏప్రిల్ 21, మనంన్యూస్:** రాప్తాడు మండలం మరూరు రెవెన్యూ గ్రామ పరిధిలోని వ్యవసాయ భూముల సమస్యలను పరిష్కరించాలని ఏడు గ్రామాల రైతులు ఫిర్యాదుల దినోత్సవంలో ఉన్నతాధికారులకు సమస్యను విన్నవించారు. రైతులు మాట్లాడుతూ మరూరు రెవిన్యూ పరిధిలో దాదాపు 12 వేల ఎకరాలు వ్యవసాయ భూములు ఉన్నాయన్నారు. ప్రస్తుతం 12 వేల ఎకరాలకు రీ సర్వేలో రెండు సర్వే నంబర్లు, వన్ బి అడంగల్ లో నమోదు అయ్యాయి అన్నారు. ఈ భూములు విక్రయించాలంటే సమస్య ఎదురవుతోందన్నారు. భూములు అమ్మినప్పుడు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో భూములను రిజిస్ట్రేషన్ కి వెళ్ళినప్పుడు ఒక ఎకరా భూమి రిజిస్ట్రేషన్ చేయించాలంటే దాదాపు మూడు లక్షల రూపాయలు నగదు రిజిస్ట్రేషన్ అధికారులు అడుగుతున్నారన్నారు. రిజిస్ట్రేషన్ అధికారులు అధిక మొత్తంలో నగదు డిమాండ్ చేస్తూ ఉండడంతో మరూరు రెవెన్యూ పొలంలో భూములు కొనుక్కోవడానికి వ్యాపారులు భయపడుతున్నారన్నారు. జిల్లా అధికారులు స్పందించి ఈ భూములకు రెండు సర్వే నంబర్లు కాకుండా ఒక సర్వే నెంబరు వన్ బిన్,అడంగల్ లో వచ్చేలా రికార్డులు మార్చాలని కోరారు. కార్యక్రమంలో రైతులు కొండారెడ్డి నారాయణస్వామి, గోపాల్, నాయుడు, కదిరయ్య, చిన్న కదిరయ్య,రామాంజనేయులు పలువురు పాల్గొన్నారు.



## క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



**బుక్కపట్నం ఏప్రిల్ 21 మనంన్యూస్ :** క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని క్షయ వ్యాధి , వారితోపాటు సన్నిహితంగా ఉన్న వారికి పరీక్షలను సోమవారం బుక్కపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు క్షయ వ్యాధి, వారితో పాటు సన్నిహితంగా ఉన్న వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బుక్కపట్నం టీబీ నోడల్ ఆఫీసర్ రామమోహన, టీబి డిటిసి సూపర్వైజర్ అబిద్ భాష, అద్వర్యములో క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి క్షయ వ్యాధి పై అవగాహన కల్పించారు. 2 వారములకు మించి దగ్గు, బరువు తగ్గడము,రాత్రిళ్ళు జ్వరము రావడము మొదలగు లక్షణములు కలిగినవారు వెంటనే పరీక్షలు చేయించుకొనవలెనని తెలియపరచి నిర్ధారణ అయిన వారితో సన్నిహితంగా ఉన్న వారికి పరీక్షలు ఎక్రే నిర్వహించి నిర్ధారణ అయిన వారికి టిపి టిమందులు ఇచ్చి క్షయ వ్యాధి వ్యాప్తి కాకుండా ముందు జాగ్రత్తలు పాటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమముల వైద్య సిబ్బం పీహెచ్ ఎన్ రామ లక్ష్మమ్మ సూపర్వైజర్ శాంతి ఎం పి హెచ్ ఎ మురళి ఏఎన్ఎం యశోదమ్మఆశాలు మంజుల బేగం , గంగ రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల ధర్నాను జయప్రదం చేయండి



**సోమందేపల్లి టౌన్ ఏప్రిల్ 21 మనంన్యూస్ :** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరుతూ ఈనెల 24న కలెక్టర్ కార్యాలయాల వద్ద చేపడుతున్న ధర్నాను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంగం పెనుగొండ నియోజకవర్గ కన్వీనర్ కొండవెంకటేశ్ పిలుపునిచ్చారు. సోమవారం వాల్మీకి సర్కిల్లో భవన నిర్మాణ కార్మికుల తో కలసి కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ ధర్నాలకు పెద్ద ఎత్తున కార్మికులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు రవి, నాగరాజు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## వర్షానికి అరటిపంట నష్టం

### ప్రభుత్వము రైతులను ఆదుకోవాలని ఎంఆర్ఓకు వినతి



**చెన్నేకొత్తపల్లి ఏప్రిల్ 21 మనంన్యూస్ :** ఆదివారం రాత్రి వచ్చిన గాలి వానకు మండలంలోని నాగసముద్రం పంచాయితీ అరటి రైతులు తీవ్రంగా నష్టపోయారు. వివరాల్లోకి వెళితే రైతులు ఆంజనేయులు, నాగభూషణ, జయరాములు, నాగప్ప, ఏ ఆంజనేయులు అనే రైతులకు సంబంధించిన తొమ్మిది ఎకరాలకు పైగా అరటి చెట్లు నేలమట్టమయ్యాయి. సోమవారం స్థానిక ఎమ్మార్వో సురేష్ బాబుకు పంట నష్టం పై వినతి పత్రం అందజేసిన అనంతరం రైతులు మాట్లాడుతూ... ఆదివారం కురిసిన గాలి వానలకు మా భూమిలో సాగు చేసుకున్న అరటి పంట ఇక పది రోజులకు కోతకు వచ్చేది అలాంటి అరటిపంట గాలి వానలకు నేలమట్టం కావడంతో 20 లక్షలు రూపాయలు పంట నష్టం వాటిల్లిందని తెలిపారు. సంబంధిత అధికారులు పంట నష్టం పై విచారణ జరిపి ప్రభుత్వము పంట నష్ట పరిహారం అందచేయాలని కోరారు.

# నేచర్ లేనిదే ఫ్యూచర్ లేదు

### ప్రపంచ ధరిత్రి దినోత్సవం - పచ్చని భూమి కోసం సంకల్పం



**గార్లదిన్నె ఏప్రిల్ 21 మనంన్యూస్ :** మనమందరం జీవించేది ఒకే భూమిపై. ఈ భూమే మన ఊపిరికి ఆక్సిజన్, మన బతుకుకు ఆధారం. అలాంటి భూమిని మనం పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా వుంది అందుకే ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ధరిత్రి దినోత్సవం (వరల్డ్ ఎర్త్ డే), ఈ భూమి పట్ల మన బాధ్యతను గుర్తు చేస్తుంది. ధరిత్రి దినోత్సవం ఆవిర్భావం : 1970లో అమెరికాలో పర్యావరణ విధ్వంసాలకు వ్యతిరేకంగా ప్రారంభమైన ప్రజా ఉద్యమమే ఈ రోజు ప్రపంచ ఉద్యమంగా మారింది. ఇప్పటి వరకు 193 కు పైగా దేశాల్లో, మిలియన్ల మందికి పైగా ప్రజలు ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ప్రతి ఏడాది ఈ దినోత్సవానికి ఒక అంశాన్ని కేటాయిస్తారు. ఈ సంవత్సరానికి సంబంధించిన అంశం: “ప్లానెట్, ప్లాస్టిక్స్” - అంటే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి భూమిని రక్షించడమే ప్రధాన ఉద్దేశ్యం. భూమి ఎదుర్కొంటున్న ముప్పులు: వాతావరణలో మార్పులు అడవుల నాశనం నేల క్రమక్షయం నీటి వనరుల కొరత వాయు మరియు నీటి కాలుష్యం ప్లాస్టిక్ దుష్పరిణామాలు జీవవైవిధ్యం కోల్పోవడం ఈ ప్రతికూలతలకు ప్రధాన కారణం మనిషి స్వార్థపు ఆలోచనలు అభివృద్ధి పేరుతో ప్రకృతిని నాశనం చేస్తూ తాత్కాలిక లాభాల కోసం భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తున్నాం. ప్రకృతిని నాశనం చేసి చేసే అభివృద్ధి భావితరాలను అంధకారంలోకి నెడుతుంది రైతు కన్నా భూమిని బాగా అర్థం చేసుకునే వాడు లేడు కానీ నేడు..వ్యవసాయ రంగం ప్రకృతి మీద ఆధారపడి ఉంటుంది. కానీ ఇప్పుడు అదే వ్యవసాయ విధానాలు మట్టిని విపపూరితం చేసి భూమిని నిర్జీవంగా మారుస్తున్నాయి. అధిక రసాయన ఎరువులు , పురుగు మందుల వినియోగం, నీటిని వృథా చేయడం వంటి పరిణామాలు మన ఆహార భద్రతను, భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ధరిత్రి దినోత్సవం - కేవలం రోజు కాదు, భావితరాల భవిష్యత్తుకు మార్గం ఈ దినోత్సవాన్ని ఒక కార్యక్రమంగా కాకుండా, ఒక జీవనశైలిగా మార్చుకోవాలి. ప్రతి ఒక్కరూ కొన్ని సాధారణ మార్పులను జీవితంలో తెచ్చుకుంటే, భూమిని రక్షించగలుగుతాం: పర్యావరణ హితమైన వ్యవసాయం(జీవ, సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం) అడవులను సంరక్షించడం, మొక్కలను నాటడం ప్లాస్టిక్ రహిత జీవనం నీటి వృథా నివారణ సౌర, వాయు శక్తి వాడకం పెంచడం రెడ్యూస్, రెయ్యూ, రేసైకిల్ () ని జీవన ప్రమాణంగా మార్చుకోవడం వంటివి: మట్టిలోజీవనశక్తిని నిలబెట్టే చర్యలు





ఇటీవల అకాల మరణం చెందిన పద్మశ్రీ వనజీవి రామయ్య లాంటి ఎంతో మంది కృషి ఫలితంగా భూమిపై ఇంకా కొంత వరకన్నా పచ్చదనం విరాజిల్లుతుంది అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని నేటి యువత ప్రకృతి పరిరక్షణలో ముందుండాలి.. ప్రకృతి పరిరక్షణలో యువత పాత్ర : భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది. ప్రకృతిని పరిరక్షించడంలో యువత ముందుండాలి. స్కూల్స్, కాలేజీల్లో పచ్చదనం కార్యక్రమాలు, అవగాహనర్యాలీలు,గ్రీన్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలి. సాంకేతికతను ఉపయోగించి పర్యావరణ సంరక్షణపై ఆవిష్కరణలు చేయాలి. ధరిత్రి దినోత్సవం ఒక రోజు మాత్రమే కాదు నేటి తరానికి మేల్కొలుపు కావాలి. ప్రకృతి మనందరికీ ఎంతో మేలు చేస్తుంది. ఇప్పుడు మనం స్పందించాల్సిన సమయం వచ్చింది ప్రకృతిని ప్రేమిద్దాం. ప్లాస్టిక్‌ను నిర్మూలిద్దాం..భూమి మనది మాత్రమే కాదు - రేపటి తరాలది కూడా. అందుకే ఒక పచ్చని సారవంతమైన భూమిని భవిష్యత్తు తరాలకు అందించడం మన అందరి బాధ్యత పర్యావరణ పరిరక్షణే భవిష్యత్తుకు రక్ష

**జి. అజయ్ కుమార్**

## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో స్థానం సంపాదించిన ముద్దలాపురం గ్రామానికి చెందిన తండ్రి కూతురు



**కూడేరు ఏప్రిల్ 21 (మనం న్యూస్):** ప్రపంచంలోనే ఒక ఉన్నతమైన పురస్కారం ఏమైనా ఉందంటే అది గిన్నిస్ వరల్డ్ రికార్డ్ పురస్కారము మాత్రమే. ఈ ప్రపంచ స్థాయి పురస్కారాన్ని అందుకోవడం అంటే సులభమైన విషయం కాదు. మరియు గిన్నిస్ బుక్‌లో పేరు సంపాదించడం అంటే అది ఊహకు అందని విషయం. అంతటి గొప్పదైన ప్రపంచ స్థాయి పురస్కారానికి తండ్రి మరియు కూతురు ఎంపిక కావడం ఎంతో అరుదు. అటువంటి ప్రపంచ స్థాయి పురస్కారాన్ని కూడా అందుకొని పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది లేదని నిరూపించారు. మన ముద్దలాపురం వాసులు వివరాలలోకి వెళితే కూడేరు మండలం ముద్దలాపురం గ్రామం దళిత కుటుంబానికి చెందిన జన్న పెన్నోబిలం తండ్రి లక్ష్మన్న తపాలా శాఖలో విధులు నిర్వహిస్తూ తనలో దాగివున్న ప్రత్యేక కళకు పదును పెట్టి అలాగే తన కూతురు జన్న. గ్రేస్ ఇవాంజెలిన్‌లో ఉన్న కళకు పదును పెట్టించి సంగీతము పట్ల తమకున్న అపారమైన ఆసక్తిని చాటారు. 01-12- 2024న విజయవాడకు చెందిన హలేల్ సంగీత పాఠశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో ఆన్లైన్ సంగీత ప్రదర్శన నిర్వహించారు. ఈ పోటీ ప్రదర్శనలో ప్రపంచంలోని 18 దేశాలకు చెందిన 1092 మంది సంగీత విద్వాంసులు పాల్గొని ఒకేసారి ఒక గంట వ్యవధిలో సంగీతము లోని మూడు సరళి స్వరాలను కీబోర్డులో వాయిస్తూ ఆలాపన చేస్తున్న వీడియోలను ఇన్స్టాగ్రామ్ ద్వారా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ వెబ్ సైట్‌కు అప్ లోడ్ చేశారు. గిన్నిస్ బుక్ ఆఫ్



వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు ఆ వీడియోలను పరిశీలించి1046 మందిని విజేతలుగా ప్రకటించారు. అందులో మన కూడేరు మండలం ముద్దలాపురం గ్రామానికి చెందిన తండ్రి కూతురు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో విజేతలుగా స్థానం సంపాదించడం గొప్ప విషయం. వీరి ప్రతిభను గుర్తించి 14 -04-2025 తేదీన హైదరాబాద్ వేదికగా హలేల్ సంగీత పాఠశాల అధినేత శ్రీ వేణుగోపాల్ దండంగి వీరికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ మరియు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ మెడల్ ను అందజేసి సత్కరించారు.

## స్పందించు సాయమందించు ఆర్డిటి కార్యక్రమానికి ఉపాధ్యాయులు విరాళం

**అగళి, ఏప్రిల్ 21 మనంన్యూస్ :** ఆర్‌డిటి వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 105వ జయంతి మాసాన్ని పురస్కరించుకుని ఆ సంస్థ చేపట్టిన స్పందించూ సాయం అందించు కార్యక్రమానికి, మండలంలోని మధూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కలసి మంచి మనసుతో 8500 రూపాయలు సోమవారం ఆర్‌డిటి కో ర్డినేటర్ ఓబులేసు కు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దాసేగౌడ్ మాట్లాడుతూ ఆర్‌డిటి సంస్థ మంచి కార్యక్రమాన్ని 2012 నుంచి తల్లి దండ్రులు లేని పిల్లలను చేరదీసి వారికి చదువుతొ పాటు,పోషణ బాధ్యత తీసుకొని వారిని గొప్పస్థాయిలో తీసుకెళ్ళిం దని, మన లాంటివాళ్ళు సహాయంతో అభివృద్ధి చేస్తున్నారన్నారు. మనమే కాదు, గ్రామాలలో వీలైనంత వాళ్లకు, చెప్పి ఈ కార్యక్రమంలో భాగస్వాములుగా చేర్చాలని సూచించారు. ఆర్‌డిటి ఏరియా కోఆర్డినేటర్ ఓబులేసు మాట్లాడుతూ, మనం ఆర్‌డిటి సహకారం తో చేపడు




తున్నఅభివృద్ధిపనులకుసహాయంచేయడమేకాకుండాఈప్రాంతంలో కష్టాల్లో, అవసరంలోఉన్నబాలబాలికలనుగుర్తించి,మాదృష్టికితెస్తేవారినిఈ స్ప ం దించు సాయ మందించుకార్యక్రమంలో తీసుకుని అభివృద్ధి చేస్తామని చెబుతూ విద్యార్థులకు,ఉపాధ్యాయులకుఆర్‌డిటిసంస్థతరపునఅభినందనలు తెలియచేశారు

# మాజీ ఎమ్మెల్యే తోపు చేసిన నిర్వాకానికి మేము ఇబ్బందులు పడుతున్నాం

- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే పరిటాల సునీతతో రైతుల ఆవేదన
- ఎయిర్ పోర్ట్ నిర్మిస్తే విలువైన భూములు కోల్పోతామన్న రైతులు
- రైతుల సమస్యలను కలెక్టర్ తో కలిసి ఓపికగా విన్న సునీత
- ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే సునీత హామీ



**రాప్తాడు, ఏప్రిల్ 21, మనంన్యూస్:** మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి చేసిన నిర్వాకానికి తాము బ్యాంకు రుణాలు రెన్యూవల్ చేసుకోలేక ఇబ్బంది పడుతున్నామని పలువురు రైతులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే పరిటాల సునీత జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. రాప్తాడు మండల పరిధిలోని ప్రసన్నాయనపల్లి గ్రామం వద్దనున్న ఆర్.జె.సి కల్యాణ మండపంలో రాప్తాడు నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తో కలిసి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పాల్గొని ప్రజల నుంచి 407 అర్జీలను స్వీకరించారు. ఇందులో ప్రధానంగా తలుపూరు దగ్గర ఎయిర్ పోర్టు నిర్మిస్తే విలువైన భూములు కోల్పోతామని రైతులు కలెక్టర్ ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకు వచ్చారు. అయితే వీటిపై అన్ని అంశాలు పరిశీలించిన తర్వాత నిర్ణయం ఉంటుందని ఇప్పటికైతే ప్రభుత్వం అలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. వంకపోరంబోకులో నిర్మించుకున్న ఇళ్లకు పట్టాలు ఇవ్వమని అనంతపురం శివారు కాలనీ వాసులు విన్నవించారు. హంద్రీ నీవా కాలువ లైనింగ్ వద్దని ఆత్మకూరు మండలం సిద్దరాంపురం రైతులు విన్నవించగా... తోపుదుర్తి రిజర్వాయర్ నిర్మిస్తామని భూసేకరణ పేరుతో 150మంది రైతులనుంచి సుమారు 720ఎకరాల భూముల్ని ఆన్ లైన్‌లో హెూల్డ్‌లో ఉంచారని.. ఈ పొలాలపై గతంలో రుణాలు పొందామని... రెన్యూవల్ కి వెళితే బ్యాంకు అధికారులు నిరాకరిస్తున్నారు. పొలాలు ఆన్ లైన్‌లో కనిపించక రెన్యూవల్ చేసుకోలేక ఇబ్బందిపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అ భూముల్ని హెూల్డ్ లో నుంచి తీసివేయాలని రైతుల కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. మూడు మండలాలలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ ఇస్తున్నారు. మెటీరియల్ కండక్టర్ ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాప్తాడులో ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించినందుకు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు భూ సమస్యలు, నీటి సమస్యలు, పింఛన్ కావాలని, ఇండ్ల పట్టాలు, రేషన్ కార్డులు, ఇండ్లు కావాలని, ఇలా పలు రకాల సమస్యలతో అర్జీదారులు వచ్చారని, వాటిని జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడి కొన్ని





సమస్యలను పరిష్కరించే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, అలాగే మిగిలిన సమస్యలను కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జిల్లా కలెక్టర్ వచ్చిన ప్రతి అర్జీదారులతో ఓపికతో సావధానంగా వినడం జరిగిందని, అలాగే అనంతపురం జిల్లాలో మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా అభినందించదగ్గ విషయమని తెలిపారు. జిల్లా కేంద్రానికి గ్రామాలలో, మారుమూల పల్లెల ప్రాంతాల నిరుపేద ప్రజలకు వారి సమస్యలను తెలియజేయుటకు వ్యయప్రయాసలు పడి వస్తున్నారనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఏ మండలాల పరిధిలో ఉన్న సమస్యలను ఆ మండలాలలో తెలియజేసే విధంగా ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, తద్వారా పేద ప్రజలు వారి సమస్యలను తెలియజేసేందుకు మంచి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అలాగే రెవెన్యూ మరియు ఇతర శాఖల సంబం ధించిన పలు రకాల సమస్యలను ఈ నియో జకవర్గ ప్రజలు జిల్లా కలెక్టర్ తెలియ జేయడం జరిగిందని, వారు ఈ సమస్యలను ప్రభుత్వం, జిల్లా అధికారులతో చర్చించి వాటిని పరిష్కరిం చేందుకు కృషి చేయాలని కోరారు.

## దేశం నేత జకీఉల్లా ఆకస్మిక మృతి బాధాకరం

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం ఏప్రిల్ 21 మనం న్యూస్ ప్రతినిధి:** మాజీ ఎంపీ సైఫుల్లా కుమారుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జకీవుల్లా ఆకస్మిక మరణం బాధాకరమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. సోమవారం ఆమె జకీఉల్లా ఇంటికి వెళ్లి ఆయన భౌతిక ఖాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అయన ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. తదుపరి కె.ఎం. సైఫుల్లాను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## అనంతపురం జిల్లా నూతన జడ్జి భీమరావును మర్యాద పూర్వకంగా కలిసిన శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్



**అనంతపురం ఏప్రిల్ 21 మనంన్యూస్ ప్రతినిధి:** అనంతపురం జిల్లా కోర్టులో సోమవారం సాయంత్రం నూతన జిల్లా జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన ఈ.భీమారావును శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్.చేతన్ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## జకీవుల్లా పార్థివ దేహాన్ని మోసి కంటతడి పెట్టిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్





**అనంతపురం ఏప్రిల్ 21 మనం న్యూస్ ప్రతినిధి :** మాజీ ఎంపీ కె.ఎం. సైఫుల్లా కుమారుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జకీవుల్లా ఆకస్మికంగా మృతి చెందడం విధితమే. కాగా సోమవారం అనంతపురం నగరంలో జరిగిన జకీఉల్లా అంత్యక్రియల్లో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. జాకీఉల్లా మరణంతో ఎమ్మెల్యే దగ్గుపాటి తన కార్యక్రమాలన్నీ రద్దు చేసుకొని ఉదయం నుంచి అంత్యక్రియలు పూర్తయ్యే దాకా అక్కడే ఉన్నారు.జకీవుల్లా నివాసం నుంచి ఆయన అంతిమయాత్ర ప్రారంభం కాగా ఎమ్మెల్యే దగ్గుపాటి జకీఉల్లా పాడెను మోసారు. కంటతడి పెట్టారు. కార్యక్రమంలో జిల్లా టి.డి.పి.అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ పాల్గొన్నారు.జకీఉల్లాఇంటినుండిఅశోక్‌నగర్‌లోని ఖబరస్తాన్‌వరకూపాడెను మోసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.అంత్యక్రియల సమయంలో ఎమ్మెల్యే ఉద్వేగానికిగురయ్యారు.కాగాజకీవుల్లాఅంతిమ యాత్రలోటి.డి.పి.శ్రేణులుపెద్దయత్తున పాల్గొన్నారు.

## యూపీ సీఎంకు ధర్మవరం పట్టు వస్త్రం, నిమ్మలకుంట తోలుబొమ్మను బహూకరించిన రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్

**అనంతపురం ఏప్రిల్ 22 మనంన్యూస్ ప్రతినిధి:** ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ను సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ కలిశారు. ప్రసిద్ధిగాంచిన ధర్మవరం పట్టు వస్త్రం, నిమ్మలకుంట తోలుబొమ్మను ఆయనకు బహుకరించారు. ఉత్తరప్రదేశ్ పర్యటనలో భాగంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మవరం నియోజక వర్గానికి సంబంధించిన ధర్మవరం పట్టు వస్త్రాన్ని, నిమ్మలకుంట కళాకారులు రూపొందించిన శ్రీ కృష్ణుని తొలుబొమ్మను యు.పి. సీఎం కు బహుకరించారు. ధర్మవరం పట్టు చీరలు, నిమ్మలకుంట తోలుబొమ్మల విశిష్ఠత గురించి ఆయనకు వివరించారు. కాగా యు.పి. సీఎం యోగి ఆదిత్యనాథ్ ఏ.పి. మంత్రి సత్యకుమార్ యాదవ్ ను సాదరంగా ఆహ్వానించి మథుర శ్రీకృష్ణుడి ప్రతిమను బహూకరించారు. అనంతరం ఇరువురు దేశ, రాష్ట్ర రాజకీయాలు, ప్రభుత్వ పథకాల అమలు, పార్టీ సంస్థాగత అంశాల గురించి చర్చించారు. తిరుమల శ్రీవారి దర్శనం చేసుకోవాలని, అలాగే ధర్మవరం నియోజక వర్గాన్ని సందర్శించాలని సత్యకుమార్ యాదవ్ యోగి ఆదిత్యనాథ్ ను కోరగా దానికి ఆయన సానుకూలంగా స్పందించారు.



# పేరుకే గ్రీవెన్స్ కార్యక్రమం అధికారులు ఎక్కడ?

– గ్రీవెన్స్ కార్యక్రమంలో కొద్దిమంది అధికారులు – సమస్యలు చెప్పుకోవడానికి అధికారులు లేరని రైతులు ఆవేదన

**తనకల్లు ఏప్రిల్ 21 మనంన్యూస్** : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు సమస్యలను తక్షణమే తీర్చాలని ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రతి మండల స్థాయి తహసిల్దార్ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమం జరుగుతుంది. కానీ తనకల్లు మండలంలో ప్రజల సమస్యలు అధికారులకు ఏమి పట్టనట్లు, నాకేం భయంలే అన్నట్లు గ్రీవెన్స్‌లో అధికారులు హాజరు కాకపోవడం విడ్డూరంగా ఉందని గ్రీవెన్స్ కార్యక్రమానికి వచ్చిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రైతు సమస్యలు అయినటువంటి సంబంధిత ఆర్టికల్చర్ అధికారులు గానీ, అగ్రికల్చర్ అధికారులు గానీ, లేదా సహాయకులు కానీ, విద్యుత్ అధికారులు గానీ, ఫారెస్ట్ అధికారులు గాని సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొనకపోవడం ఎంతవరకు సమంజసమని కొంతమంది రైతులు బహిరంగ చర్చించుకుంటున్నట్లు సమాచారం, ముఖ్యంగా మండల కేంద్రంలో దాదాపు 15 రోజుల నుంచి కరెంటు సమస్యతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న పట్టించుకునే నాథుడే కరువ య్యారని కాలనీవాసులు లబోదిగోమని కొట్టుకుంటున్నారు. అదేవిధంగా పండ్ల తోటలకు ఎటువంటి సహాయం కావాలన్నా, సమస్యలపై అడిగి తెలుసుకోవాలన్న సంబంధిత అధికారులు కొంతకాలం నుంచి గ్రీవెన్స్



కార్యక్రమంలో పాల్గొనలేదని కొంతమంది రైతులు ఆవేదనతో ఉన్నారు, అదేవిధంగా, రైతులు పంట పెట్టినా కూడా వన్యప్రాణులైనటువంటి జింకలు, మరియు అడవి పందులు వాటి వలన పంట పండించిన వన్య ప్రాణులు తినేసి రైతులకు బూడిద మిగులుస్తున్నాయని, సంబంధిత ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణం లేకపోలేదు. ఇప్పటికైనా మండల మెజీస్ట్రేట్ వచ్చే సమావేశానికి అందరు అధికారులు గ్రేవేన్స్ హాజరయ్యే విధంగా చూడాలని ఈ సందర్భంగా పలువురు రైతుల విజ్ఞప్తి చేశారు.

## మెకానికల్ ఇంజనీరింగ్‌లో ఏఐ ఆవిష్కరణ




**గుత్తి రూరల్ ఏప్రిల్ 21 (మనంన్యూస్):** గుత్తి పట్టణ చివరలోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం మెకానికల్ ఇంజనీర్లు ఏఐ ఆవిష్కరణ అతిధిగా విచ్చేసిన మెకానికల్ విభాగపతి ప్రారంభించారు. ఈ సెషన్‌కు జేఎన్టీయూ మెకానికల్ ఇంజనీరింగ్ కళాశాల నుండి మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ కళ్యాణి రాధా ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఆధునిక మెకానికల్ సిస్టమ్స్ డిజైన్ ప్రక్రియలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క పరివర్తన పాత్రపై ఆమె ప్రసంగించారు. ప్రిడిక్టివ్ మెయింటెనెన్స్, స్మార్ట్ తయారీ డిజైన్ ఆప్టిమైజేషన్ వంటి రంగాలలో ఏ ఐ టెక్నాలజీల ఏకీకరణను డాక్టర్ కళ్యాణి నొక్కిచెప్పారు. అలాగే ఇంజనీరింగ్ విద్యలో ఇంటర్ డిసిప్లినరీకు పెరుగుతున్న ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ వి కే. పద్మావతమ్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఏఓ ఇంతియాజ్ బాషా, మెకానికల్ హెచ్ఓడి డాక్టర్ ఖయ్యూమ్, ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పావని



**అనంతపురం క్రైమ్ 21 మనంన్యూస్ :** అనంతపురం నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్‌గా డాక్టర్ డి. పావని నూతన బాధ్యతలు స్వీకరించారు. సోమవారంనగరపాలకసంస్థకమిషనర్‌బి బాలస్వామి ని మర్యాద పూర్వకంగా కలిసిపుష్పగుచ్ఛంఅందజేశారు. ఇటీవలజరిగినబదిలీల్లోభాగంగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ మరియు కమిషనర్ (ఎఫ్ఏసి) చింతలపూడి నగర పంచాయతీ నుండి అనంతపురం నగరపాలక సంస్థకు బదిలీ అయ్యారు. అధికారులు సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు.

## నిరుపయోగంగా ఉన్న వాటర్ ప్లాంట్

### అధికారులు ప్రతినిధులు ఒక సారి ఇటువైపు చూడరూ

**(కూడేరు )ఏప్రిల్ 21(మనం న్యూస్) :** కూడేరు మండల పరిధిలోని చోళ సముద్రం గ్రామం నందు గత సంవత్సరంగా ఆర్వో ప్లాంట్ నిరుపయోగంగా ఉందని ఈ ప్లాంట్ ను రాయల్ విండో పవర్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ వారు ప్రారంభించారని, మంచినీరు త్రాగడానికి మా గ్రామానికి అందుబాటులో ఉండేదని, వాటర్ ప్లాంట్ పునర్నిర్మాణం చేపడితే బావుంటుందని ఆ గ్రామ ప్రజలు వాపోతున్నారు, గతంలో ఈవాటర్ ప్లాంట్ వలన మంచి త్రాగునీరు పుష్కలంగా లభించేదని ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే ఆర్ ఓ ప్లాంట్ ను పునః ప్రారంభించాలనికోరుతున్నారు




# పేలుబండలో ప్రారంభమైన కుంచిటిగర నమోదు

### - అధ్యక్షులు అనంతరాజు



**అమరాపురం,ఏప్రిల్ 21,మనంన్యూస్:** అమరాపురం మండలం,శివరం పంచాయతీ,పే ఎలుబండలో ఆదివారం రాత్రి కుంచిటిగర సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంను ప్రారంభించినట్లు అధ్యక్షులు బి.అనంతరాజు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తొలి రోజు పేలుబండలో 53 మంది సభ్యత్వం తీసుకొన్నారన్నారు. కుంచిటిగ సముదాయ భవనం నిర్మాణం కోసంతో పాటు సభ్యత్వం పాండురంగప్ప రూ 3000, మల్లికార్జున రూ 2000, బలరాం రూ 5000, చంద్రశేఖర్ రూ 7500, లక్ష్మణమూర్తి రూ 1000, హరీష్ రూ 3000, తిమ్మన్న రూ 1000, మంజునాథ్ రూ 1300, విశ్వనాథ్ రూ 15వేలు, విరాళం ప్రకటించారన్నారు. సభ్యత్వంతో పాటు విరాళం ప్రకటించిన వారందరికీ సంఘం తరపున అధ్యక్షులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బసవనపల్లి ఉగ్రప్ప, డైరెక్టర్లు రామలింగప్ప సి.సి గిరి బి.కాంతరాజు,శివరం మాజీసర్పంచ్‌ఈరన్న,స్థానికనాయకులు మల్లికార్జున, హనుమంత రెడ్డి, హనుమంత రాయప్ప, విశ్వనాథ్, బలరాం, పాండురంగప్ప, నాగేంద్రప్ప, వెంకటేష్, రంగస్వామి, మంజునాథ్, పేలుబండ గ్రామ కుంచిటిగర కులబాంధవులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో జాతీయ స్థాయి ర్యాంకు సాధించిన ప్రగతి గ్లోబల్ జెన్ విద్యార్థిని



**పెనుకొండ ఏప్రిల్ 21 మనంన్యూస్ :** 2024-25 సంవత్సరం జేఈఈ మెయిన్స్‌లో జాతీయ స్థాయి 108వ ర్యాంకు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రగతి గ్లోబల్ జెన్ విద్యార్థిని ఎస్ తేజశ్వినికి పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ 13 సంవత్సరాలు మా పాఠశాలలో చదివి ఇంతటి ఘన విజయం సాధించి తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావడం గర్వించదగ్గ విషయమని,విద్యార్థి దశలోనే చదువు కన్నా మొదట సంస్కారం అలవర్చుకోవాలని, మిగిలిన విద్యార్థులకు తను స్ఫూర్తిదాయకమని తెలిపి పాఠశాల తరపున తేజశ్వినికి ఘనంగా సత్కరించారు. అనంతరం తేజశ్విని మాట్లాడుతూ విద్యార్థిదశలో విద్యార్థుల ఆలోచన కేవలం చదువు మీదనే ఉండాలని తన విజయానికి కారణమైన తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకురుణపడి ఉంటానని తెలియజేసింది. అదేవిధంగా గ్రాడ్యుయేషన్ డే ను కూడా నిర్వహించారు. కరస్పాండెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ... కిండర్ గార్డెన్ పూర్తి చేసి ప్రాథమిక తరగతులకు వెళుతున్న పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే ఒక వేడుక అని ఇది పిల్లల జీవితంలో ఒక కొత్త దశకు నాంది పలుకే మైలురాయని, ఇది విద్యా విజయాల వేడుక, విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమిష్టి ప్రయత్నాలు వేడుక అని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థికి గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్ అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపా ధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## టీడీపీ కార్యకర్తకు సహాయం అందించిన ఎమ్మెల్యే కందికుంట

### - ఎమ్మెల్యే దాతృత్వంతో సహాయన్ని ఆనంధించిన గిరిజనులు



**తనకల్లు,ఏప్రిల్ 21(మనంన్యూస్):** తనకళ్ళు మండల పరిధిలోని గెమేనాయక్ తాండ పంచాయతీలోని మోటు చింత మాను తాండకి చెందిన భూక్య తులేసే నాయక్‌కి నిన్నటి రోజున కొక్కంటి క్రాస్ నందు ఆక్సిడెంట్ అయ్యిన విషయం తెలిసినవెంటనే నియోజకవర్గ శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ గ్రామ టీడీపీ నాయకులుతో చర్చించి సోమవారం కదిరిలోని త్రివేణి హాస్పెటల్‌లోఉన్న తులేసే నాయక్ కి పరామర్శించి అతని యోగక్షేమాలు అడిగి వారికి 50,000 రూపాయలుఆర్థికసహాయంచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తనకళ్ళు మండల మాజీ కన్వీనర్ బీగంశంకర్‌నాయుడు, గ్రామ సర్పంచ్ భర్త ఉత్తన్న నాయక్,తెలుగు యువత అధ్యక్షులు కావడి ప్రవీణ్ కుమార్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్, ఎమ్మెల్యే స్టాఫ్ బాబ్జాన్,బూత్ ఇంచార్జి మూడే బాలాజీ నాయక్, మహేష్ నాయక్, భూక్య వెంకటరమణ నాయక్, తదితరులు పాల్గొన్నారు



# నిందితులు తరచూ న్యాయవాదులను సంప్రదించాలి

### - ఉపకారాగారంలో కులవివక్షకు తావులేదు - అర్హత ఉంటే ఉచిత న్యాయ సహాయం - జిల్లా న్యాయాధికారి సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్



**హిందూపురం ఏప్రిల్ 21 మనంన్యూస్ :** కేసుల వివరాలను తెలుసుకొనేందుకు ఉపకారాగారంలో ఉన్న నిందితులు తరచూ న్యాయవాదులను సంప్రదించుకునే అవకాశం ఉందని జిల్లా న్యాయ అధికారి సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్ సూచించారు. బంధువుల ద్వారా న్యాయవాదులకు సమాచారం అందించి కలుసుకోవచ్చన్నారు. సోమవారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపకారాగారంలో ఉన్న నిందితులు ఎప్పటినుంచి కారాగారంలో ఉంటున్నారు, ఎలాంటి నేరాలు చేశారు, న్యాయవాదులు ఉన్నారా, వైద్య సదుపాయం, భోధన పదార్థాల నాణ్యత తదితర అంశాలను నిందితులతో నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపకారాగారంలో 18 యేళ్ల లోపు 70 సం.రాలు పైబడిన నిందితులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అదే విధంగా ఉపకారాగారంలో అధికారులు, సిబ్బంది కుల వివక్ష ప్రదర్శిస్తుంటే తెలియజేయాలని, జైళ్లలో కుల వివక్షకు తావు లేదన్నారు. ఇకపోతే నిందితులు తరచూ బంధువులను కలుసుకుంటున్నారా, కేసుల విషయాలను చర్చిస్తున్నారా అన్న అంశాలపై న్యాయమూర్తి ఆరా తీశారు. కేసుల విషయంపై తరచూ న్యాయవాదులను సంప్రదించి తెలుసుకోవాలన్నారు. అర్హత ఉన్న నిందితులు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి ఉచిత న్యాయ సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని శివ ప్రసాద్ యాదవ్ తెలిపారు. అదేవిధంగా దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న నిందితులుకూడా సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఇందులో భాగంగా ఇరువురు నిందితులు వైద్య పరంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే మెరుగైన చికిత్సలుచేయించేందుకుచర్యలుతీసుకోవాలనిఉపకారాగార అధికారి హనుమప్పకు సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కళావతి, సంతోషి కుమారి, మురళి, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు హమలుకు సిఎం చంద్రబాబు అడుగులు

- మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలతో నిరుద్యోగుల్లో ఆనందం
- సిఎం చంద్రబాబు మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం
- ఎమ్మెల్యే టిటిడి పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు



**మడకశిర,ఏప్రిల్ 21,మనంన్యూస్:** ఎన్డిఏ కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు హామలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందడుగులు వేస్తున్నారని ఎమ్మెల్యే టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు తెలిపారు.మడకశిర పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో సోమవారం డిఎస్సీ అభ్యర్థులతో పాటు,ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి,రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత సమితి కన్వీనర్ విఎం పాండురంగప్ప తదితరులు కలిసి,సిఎం చంద్రబాబు బాబు,మంత్రి లోకేష్ బాబు చిత్ర పాటలకు వారు పాలాభిషేకం చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిజాయితీతో అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకుని చరిత్రలో నిలిచిపోతారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం మెగా డీఎస్సీ అంటూ ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఉపాధ్యాయ అభ్యర్థులకు ఆశలు కల్పించింది, కానీ ఐదేళ్ల కాలంలో ఆ దిశగా చర్యలు చేపట్టకుండా నిరుద్యోగులకు మోసం చేసిందన్నారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు మెగాడీఎస్సీ అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులకు గొప్ప వరం అన్నారు. డీఎస్సీ అభ్యర్థులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, డి ఎస్సీ అభ్యర్థులుఅన్ని అనుబంధ కమిటీ నాయకులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాల పండుగ

- నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ, ఉద్యోగాల కల్పన
- సీడాప్ ఛైర్మన్ గుణపాటి దీపక్ రెడ్డి



**అనంతపురం ఏప్రిల్ 21 మనం న్యూస్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ నిరుద్యోగ యువతకు పెద్దఎత్తున సీడాప్ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణను అందించటంతో పాటు వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని సీడాప్ సంస్థ చైర్మన్ గుణపాటి దీపక్ రెడ్డి సోమవారం విడుదల చేసిన ప్రక టనలో పేర్కొన్నారు.దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం ద్వారా శిక్షణను అంది స్తున్నామన్నారు.18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన గ్రామీణ నిరు ద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు. శిక్షణా కాలంలో వారికి ఉచితంగా భోజనంతో పాటు వసతి, యూని ఫామ్, కోర్స్ మెటీరియల్ అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగా వకాశాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. అందులో భాగంగా సీడాప్ కూడా తనవంతు పాత్రను నిర్వహిస్తుందన్నారు. ఒక వైపు డీఎస్సీ ద్వారా వేలాది ఉద్యోగాలు, మరో పక్క సీడాప్ ద్వారా నైపుణ్య శిక్షణ పొందిన తరు వాత లక్షల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. ఇందుకోసం అనేక కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నామన్నారు. శిక్షణ అనంతరం ఆయా కంపెనీల్లో ఉద్యోగాలు పొందే వీలు ఏర్పడుతుందన్నారు. ఈ అవకాశాలను రాష్ట్రంలోని యువత అందిపుచ్చుకుని ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆయన కోరారు.

## పోప్ ఫ్రాన్సిస్ మృతి బాధాకరం : ఈటె స్వామిదాసు



**అనంతపురం, ఏప్రిల్ 21, మనంన్యూస్ :** పోప్ ఫ్రాన్సిస్ మరణం చాలా బాధాకరమని తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు పేర్కొన్నారు. పోప్ ఫ్రాన్సిస్ ఏప్రిల్ 21, 2025న88సంవత్సరాల వయ సులో మరణించారు. డిసెంబర్ 17, 1936నజార్జ్ మారియో బెర్గోగ్లి యోగా జన్మించిన ఆయన కాథలిక్ చర్చి అధిపతి, వాటికన్ సిటీ స్టేట్ సార్వభౌముడు. ఆయన పాపసీ కాలంలో, ఆయన వినయం, దేవుని దయపై ప్రాధాన్యత, సామాజిక న్యాయం, మతాంతర సంభాషణ పట్ల నిబద్ధతకు ప్రసిద్ధి చెందారని తెలియజేశారు. పోప్ ఫ్రాన్సిస్.. మానవాళిని ప్రేమ, దయతోనడిపించారని,శాంతిసందేశంద్వారాలక్షల మందికి స్ఫూర్తినిచ్చా న్నారు. రాష్ట్ర ప్రజల తరఫున ప్రపంచ క్యాథలిక్‌లకు సంతాపం తెలియ జేస్తున్నామనిటీడీపీక్రిస్టియన్‌సెల్‌రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు తెలిపారు.

# దేశం నేత జకీవుల్లా ఆకస్మిక మృతి పార్టీకి తీరని లోటు

రాష్ట్ర బీసీ,ఈ.బి.సీ. సంక్షేమం,చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత



**అనంతపురం, ఏప్రిల్ 21 మనం న్యూస్ ప్రతినిధి :** మాజీ ఎంపీ సైపుల్లా కుమారుడు తెలుగుదేశం పార్టీ నాయకుడు కె.ఎం. జకీవుల్లా మృతి పార్టీకి తీరనిలోటనిరాష్ట్రవెనుకబడినతరగతుల సంక్షేమం, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత పేర్కొ న్నారు. సోమవారం అనంతపురం నగరంలోని రామ్ నగర్ లో నివసిస్తున్న మాజీ రాజ్యసభ సభ్యులు కేఎం. సైపుల్లా ఇంటికెళ్ళి ఆకస్మిక మృతి చెందిన ఆయన కుమారుడు కేఎం జకీవుల్లా భౌతిక ఖాయంపై పూలమాల వేసి నివాళు లర్పించారు. కేఎం. సైపుల్లాను మంత్రి సవితతో పాటు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ లు ఓదార్చి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ జకీవుల్లా గుండ పోటుతో మృతిచెందడం చాలా బాధాకరమన్నారు. నారాచంద్రబాబునాయుడుఅధికారంలోకి రావాలని కోరుకుంటూ జకీఉల్లా అనంతపురం నుంచి పెనుకొండ బాబయ్య స్వామి దర్గాకు పాదయాత్ర చేశారని ఆమె గుర్తు చేసుకున్నారు. జకీవుల్లా మృతి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు చాలా బాధపడ్డారన్నారు. జకీఉల్లా కుటుంబానికి తాము అండగా ఉంటామన్నారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ మాజీ ఎంపీ సైపుల్లా కుమారుడు, మిత్రుడు కేఎం జకీవుల్లా ఆకస్మిక మృతి టి.డి.పికి తీరనిలోటన్నారు. ఆయన ఎంతో కష్టపడి పని చేసే వ్యక్తియని పేర్కొన్నారు. జక్కీవుల్లా చేపట్టిన సేవా కార్యక్రమాలనుఆయనగుర్తుచేసుకున్నారు. జకీ వుల్లామృత దేహానికి నివాళులు అర్పించిన వారిలో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, తదితరులు ఉన్నారు.



# వట్టి మాటలు కట్టి పెట్టీ గట్టి మేల్ తల పెట్టవోయ్

- తల్లికి వందనం పథకం అమలు చేయాలి : ఎస్ఎఫ్ఐ



**గుడిబండ,ఏప్రిల్ 21,మనంన్యూస్:** ఎన్డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు 2024,25 ఆర్థిక సమా వత్సరానకు సంబందించిన తల్లికి వందనం పథకం ద్వారా డబ్బులు చెల్లించక పోయిన విషయం తెల్సిందే.ఈ నేపథ్యంలో వట్టి మాటలు కట్టిపెట్టి గట్టి మేలు తల పెట్టవయ్ అన్నట్టుగా 2025,26వ సంవత్సరానకు సంబందించిన తల్లికి వందనం పథకం అమలు చేసి విద్యార్థుల తల్లీ బ్యాంకు ఖాతాల్లోకి రూ 15 వేలు జమా చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా గుడిబండ మండల డెప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయ కులు అంజి,తిప్పేష్ లు మాట్లాడుతూ ఇప్పటికే విద్యా సంవత్సరం గడిచి పోయిం దన్నారు.మొన్న ఎన్నికల్లో ఇంట్లో చదివే ప్రతి ఒక్క విద్యార్థికి తల్లికి వందనం పేరుతో రూ 15వేలు ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. కానీ కరెక్ట్‌గా ఈ విద్యా సంవ త్సరం ప్రారంభంరోజునే రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేశారన్నారు. సూపర్ సిక్స్ అమలు చేస్తామని. కానీ అప్పటి నుండి ఇప్పటి వరకూ తల్లికి వందనం గురించి మాట్లాడటమేలేద న్నారు. మరి ఈ విద్యా సంవత్సరం మారో రెండు రోజుల్లో ముగుస్తుంద న్నారు. ఈ పథకాన్ని నమ్ముకొని కొందరు ప్రైవేటు విద్యాసంస్థలలో తమ పిల్లలను చేర్పించారన్నారు. కానీ ఇప్పటికీ ఈ పథకం అందక పోవడంతో అప్పులు చేసి ఫీజులు కట్టాల్సి వస్తోందన్నారు. ఇలా అప్పులు పెరిగి పోయి కొన్ని సందర్భాలలో వాటిని తీర్చలేక తల్లి తండ్రుల ఆత్మ హత్య లు వరకు దారి తీస్తోం దన్నారు. కావున ఈ పథకంను తక్షణమే అమలు చేసి విద్యార్థుల తల్లీ బ్యాంకు ఖాతాల్లో జామచేసి ఆదుకోవాల్సిందిగా భారత విద్యార్థిఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)నాయకులు డిమాండ్ చేసారు.ఈకార్యక్రమంలోవిద్యార్థిసంఘం నాయ కులు వినోద్ , నందిష్, తదితరులు పాల్గొన్నారు.

# కె.యం.జకీవుల్లా మృతి టీడీపీ పార్టీకి, మైనార్టీలకు తీరని లోటు

- ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**గార్లదిన్నె ఏప్రిల్ 21 మనంన్యూస్ :** మాజీ రాజ్యసభ సభ్యులు కె.యం. సైపుల్లాకుమారుడు, టిడిపి మైనారిటీ నాయకులు,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె.యం. జకీవుల్లా ఆకస్మిక మృతి పట్ల శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జకీవుల్లా ఆకస్మిక మరణం టీడీపీ పార్టీకి, ముస్లిం మైనారిటీలకు తీరని లోటని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీపేర్కొన్నారు.జకీవుల్లా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పెద్దలు కె.యం. సైపుల్లా కి మనోధైర్యం ఇవ్వాలని అల్లాహ్ ను కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన సభకు ఆహ్వానం

**కణేకల్ ఏప్రిల్ 21 మనం న్యూస్ :** 1996–97 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన ఈ నెల అనగా ఏప్రిల్ 23వ తేదీన బుధవారం పట్టణ కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు నిర్వహించబోతున్నట్లు పూర్వ విద్యార్థులు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. కావున ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో భాగంగా నూతన శ్రీ సరస్వతీ దేవి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు 1996 – 97 పూర్వ విద్యార్థుల బృందం చే ఘనంగా నిర్వహించబడుతోందని తెలిపారు. 1996 – 97 విద్యా సంవత్సరంలో చదివిన మిత్రులు అందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి ఆనాటి పాత జ్ఞాపకాలను, అలాగే మనం చదివిన పాఠశాల రుణం తీర్చుకునే అవకాశాన్ని పూర్వ విద్యార్థులు అందరూ సమేతంగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని పూర్వ విద్యార్థులు విజ్ఞప్తి చేశారు.

# ప్రాణహాని ఉంది.. రక్షణ కల్పించండి

- ఎస్పీని కోరిన దేవా నరేష్

**అనంతపురం, ఏప్రిల్ 21, మనంన్యూస్ :** నార్పల మండలం బొందలవాడ గ్రామానికి చెందిన మల్లికార్జున నాయుడు నుంచి తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని బిల్డర్ దేవా నరేష్ పోలీసులను కోరారు.సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో జిల్లా ఎస్పీ ని దేవా నరేష్ కలిసి తనకు జరిగిన అన్యాయాన్ని వినతిపత్రం ద్వారా తెలియజేశారు. తాను మల్లికార్జున నాయుడుతో నాలుగేళ్ల క్రితం ఆర్థిక లావాదేవీల్లో భాగంగా దాదాపు రూ.50 లక్షలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ మొత్తంలో రూ.30లక్షల దాకా తిరిగి ఇచ్చేసినట్లు చెప్పాడు.మిగిలిన మొత్తం కోసం మల్లికార్జున నాయుడు తీవ్ర ఇబ్బందులకు గురి చేయడంతో తనకు అనంతపురం నగరంలోని ఆశోక్ నగర్‌లో ఉన్న (రూ.2కోట్లు విలువ గల) భవంతిని పూర్తి రిజిస్ట్రేషన్ చేయించాడన్నారు.ప్రస్తుతం ఈ భవంతికి సంబంధించి రూ.20వేల దాకా బాడుగలు మల్లికార్జునే తీసుకుంటున్నాడన్నారు.ప్రస్తుతం ఆ భవంతిని అమ్మకానికి పెడితే..అడ్డు పడుతూ నా ఇంటి దగ్గరకు తన అనుచరులతో వచ్చి చంపుతానంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఎస్పీకి వివరించారు. కావునమల్లికార్జుననాయుడు నుంచి తనకు ప్రాణహాని ఉందని,ఈ విషయంలో రక్షణ కల్పించడంతోపాటు విచారించి న్యాయం చేయాలని ఎస్పీని కోరారు.

# పేకాట జూద కేంద్రంపై పోలీసులు మెరుపు దాడి

■ నలుగురు జూదరులు అరెస్టు - అర్బన్ సీఐ నగేష్ బాబు ■ రూ 90వేలు నగదు 4 ద్విచక్ర వాహనాలు 4సెల్ ఫోన్లు స్వాధీనం



**మడకశిర,ఏప్రిల్ 21,మనంన్యూస్:** మడకశిర మండలం,భీమరాయనపల్లి గ్రామ పొలిమేరలో పేకాట జూదం ఆడుతున్నారన్న సమాచారం అందుకున్న మడకశిర అర్బన్ సీఐ ఎస్.నగేష్ బాబు తమ పోలీసు సిబ్బంది కలిసి జూదకేంద్రం పై మెరుపు దాడులు నిర్వహించిన సంఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది.అర్బన్ సీఐ నగేష్ బాబు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.మండల పరిధిలోని భీమరాయనపల్లి గ్రామ పొలిమేరలో ఓ రైతు కానుగ చెట్టు సమీపంలోని ముళ్ల చెట్లు మధ్యలో పేకాట జూదం ఆడుతున్నారన్న రాబడిన సమాచారంమేరకు తనతో పాటు తమ పోలీసు సిబ్బంది భీమరాయనపల్లి చేరుకొని పేకాట జూద కేంద్రంపై దాడులు చేయగా జూదరులు తప్పించుకుని పోగా 4మంది జూదరులను పట్టుకోవడం జరిగిందన్నారు.ఈ జూద కేంద్రంలో సుమారుగా 20మంది దాక జూదంఆడుతున్నట్లుతెల్సిందన్నారు.వారివద్దనుంచిరూ90,070/- నగదుతో పాటు,4ద్విచక్ర వాహనాలు,4 మొబైల్ సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ నగేష్ బాబు వివరించారు.శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఆదేశాలమేరకు,పెనుకొండ ఎస్‌డిపిఓ నరసిం గరావు పర్యేక్షణలోమడకశిరఅర్బన్‌పోలీసు స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు నిర్మూలనకు గట్టి చర్యలు చేపట్టడం జరిగింద న్నారు.కావున మడకశిర అర్బన్ పరిధిలోని గ్రామాల్లో,పట్టణంలో ఎక్కడైన ఎవరైనా పేకాట,మట్కా,కర్నాటక మద్యం అమ్మకాలు,అనుమతి లేకుండా ఇసుక రవాణా తదితర అసాంఘిక కార్యకలాపాలకుపాల్పడుతుంటేవెంటనేపోలీసులకుపక్కసమాచారం ఇవ్వాల్సి ందిగా అర్బన్ సీఐ ఎస్.నగేష్ బాబు కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ముత్యాలు,హెడ్ కానిస్టేబుళ్లు,పోలీసు కానిస్టేబుళ్ళు,హోమ్ గార్డులు పాల్గొన్నారు.

# దేశం నేత జకీవుల్లా ఆకస్మిక మృతి పార్టీకి తీరని లోటు

■ ఎంపి అంబిక లక్ష్మీనారాయణ





**అనంతపురం ఏప్రిల్ 21 మనంన్యూస్ :** మాజీ ఎంపీ సైపుల్లా కుమారుడు తెలుగుదేశం పార్టీ నాయకుడు కె.ఎం. జకీవుల్లా మృతి పార్టీకి తీరని లోటని అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబిక లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం నగరంలోని రామ్ నగర్ లో నివసిస్తున్న మాజీ రాజ్యసభ సభ్యులు కేఎం. సైపుల్లా ఇంటికెళ్ళి ఆకస్మిక మృతి చెందిన ఆయన కుమారుడు కేఎం జకీవుల్లా భౌతిక ఖాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కేఎం. సైపుల్లాను ఎంపీ అంబికా తో పాటు ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు, ఆలం నరస నాయుడు లు ఓదార్చి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ జకీవుల్లా గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. నారా చంద్ర బాబు నాయుడు అధికారంలోకి రావాలని కోరుకుంటూ జకీఉల్లా అనంతపురం నుంచి పెనుకొండ బాబయ్య స్వామి దర్గాకు పాదయాత్ర చేశారని అయన గుర్తు చేసుకున్నారు. జకీవుల్లా మృతి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు చాలా బాధపడ్డారన్నారు. జకీఉల్లా కుటుంబానికి తాము అండగా ఉంటామన్నారు. కాల్వ శ్రీనివాసులు, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ మాజీ ఎంపీ సైపుల్లా కుమారుడు, మిత్రుడు కేఎం జకీవుల్లా ఆకస్మిక మృతి టి.డి.పికి తీరని లోటన్నారు. ఆయన ఎంతో కష్టపడి పని చేసే వ్యక్తియని పేర్కొన్నారు. జక్కీవుల్లా చేపట్టిన సేవా కార్యక్రమాలను వారు గుర్తు చేసుకున్నారు.

## సీఎం పుట్టినరోజు పురస్కరించుకుని అనాథాశ్రమంలో అన్న వితరణ, స్వీట్లు పంపిణీ

**అనంతపురం, ఏప్రిల్ 21 మనంన్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజును పురస్కరించుకుని తెలుగు యువత సీనియర్ నాయకులు సంతోష్ కమలకొండ సోమవారం రూరల్ పరిధిలోని ఆశ్రయ అనాథ ఆశ్రమంలో వృద్దులకు, పిల్లలకు స్వీట్లు పంచి పెట్టారు. అలాగే అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కేక్‌ను అనాథ వృద్దులు, పిల్లల మధ్య కట్ చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్‌ఈఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ నాగభూషణం హాజరయ్యారు.ఈసందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



జన్మదినవేడుకల్లోభాగంగామొక్కలునాటా మన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త చంద్రన్న అభిమాని బ్యానర్లు, కటౌట్లు కాకుండా ఆయన పేరు మీద ఒక మొక్క నాటి ప్రాణం పోయాలన్నారు. సమస్త మానవాళికి, జీవరాసు లకు మేలు చేసినవాం ళ్ళుతామన్నారు. చంద్రబాబు నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రిగా ఉండి ప్రజల సంక్షేమం కోసం పరితపిస్తున్నారన్నారు. ఇచ్చిన మాట తప్పకుండా ప్రతి హామీని నెర వేరుస్తూ వస్తున్నారన్నారు. ఎండీ నాగభూషణం మాట్లాడుతూ.. సంతోష్ కమల కొండతనమండలంలంకనగానపల్లిలోకరోనా సమయంలో మొట్ట మొదటిగా డేటల్ సోప్, చేతి టవల్ పంచినమొదటివ్యక్తిఅన్నారు. టీడీపీలో 2011లోనే అనేక ప్రసంగాలు చేసినసీనియర్ తెలుగుయువత నాయకులు అన్నారు. రాయల సీమ వ్యాప్తంగా మంచికార్యక్రమాలుచేశారని,ఆల్ఇండియా కురుబ సంఘంలోఅనేకకార్యక్ర మాలు చేసి ఆరు రాష్ట్రాల్లో సన్మానాలు పొందాడ న్నారు. ముఖ్య మంత్రి చంద్ర బాబునాయుడు కూడా కమలకొండ సంతోష్‌కు మంచి పదవి ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రజకులకు న్యాయం చేయండి

■ గార్లదిన్నె తహశీల్దార్‌కి రజక వృత్తిదారుల సమాఖ్య వినతి



**గార్లదిన్నె ఏప్రిల్ 21 మనం న్యూస్ :** గార్లదిన్నె మండలం కల్లూరు అగ్రహారం రజకులకు న్యాయం చేయాలని రెవిన్యూ తాసిల్దార్ కి రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ జిల్లా అధ్యక్షులు సి నాగప్ప రజక వృత్తిదారుల సమాఖ్య. కల్లూరు గ్రామం అధ్యక్షులు రుద్రయ్య, గౌరవాధ్యక్షులు పుల్లన్న, సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గార్లదిన్నె మండలం కల్లూరు అగ్రహారం గ్రామ ఎండార్మెంట్, ఏప్రిల్ 4వ తేదీన పొలం సర్వే నెం 38-1 2 0.49 ఏ.సి. ఎల్ పి 305 162 2 0.45 ఏ.సి 80 సంవత్సరాలు దోబి ఘాట్ నిర్మాణం చేసుకొని దాదాపుగా 100 కుటుంబాలు రజక వృత్తి చేసుకొంటు జీవిస్తునా ్నమన్నారు. ప్రస్తుతం గార్లదిన్నె కల్లూరు అగ్రహారం నివాసి అయిన సన్నయ్య తండ్రి నారాయణ కి తేదీ 18-01-1971 డి ఏ ఆర్ డి ఐ ఎస్. నెంబర్ 1155/80 "డి "పట్టాగా సర్వేనెంబర్ 38-1, లో 0.49 ఏ.సి. ఎల్.పి నెంబర్ 162 నందు విస్తీర్ణం 0.45 ఏసీ కలదు. అతను మరణించిన తరువాత అతని భార్య అయిన అరవ నాగమ్మ ఆమె పేరుతో "డి" పట్టా ఫారం ఇవ్వడం జరిగిందన్నారు. ఖాతా నంబరు 17. కానీ ఆమె భర్త గాని,ఆమె గాని ఇంతవరకు సాగులో లేరు అనే విషయం రికార్డు ప్రకారం ఉందన్నారు. పై అధికారులకు ఈ విషయాలపైన విచారణ జరిపి, పరిశీలించి తగు చర్యలు తీసుకోని, శ్రీ ఆంజనేయ స్వామి రజక వృత్తి దారులు సమాఖ్యా పేరు మీద "డి" పట్టా ఫారంను మంజూరు చేయవలసినదిగా కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సి. రామాంజనేయులు, ఎన్. ,సి. రాము, వెంకటేష్ నాగరాజు గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు




## అట్టహాసంగా భాష్యం విద్యాసంస్థల అన్యువల్ డే




**అనంతపురం, ఏప్రిల్ 21 మనంన్యూస్ :** నగరంలోని జీసస్‌నగర్‌లో గల భాష్యంవిద్యాసంస్థల్లోఅన్యువల్ డే కన్నులవిందుగా జరిగింది. కార్యక్రమంలో విద్యార్థులు నృత్య ప్రదర్శనలు, యోగాసనాలు చూపర్లను ఆకట్టు కున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టూటౌన్ ఎస్ఐ శ్రీకాంత్, అవినీతి నిరోధక శాఖ ఇన్‌స్పెక్టర్ హమీద్ ఖాన్ హాజరయ్యారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ భాష్యం విద్యాసంస్థలు తాను చదువుకున్నప్పుడు నుంచి కూడా ఉన్నాయని ఎంతో పేరు ఉన్న విద్యాసంస్థలని ఉన్నతమైన, నాణ్యమైన విద్యలను అందిస్తున్న ఏకైక విద్యాసంస్థ అని కొనియాడారు. భాష్యంవిద్యా సంస్థల్లో చక్కటి ఆట స్థలం, పిల్లలు చదువుకోవడానికి కావాల్సిన వసతులు ఉన్న ఏకైక స్కూల్ భాష్యం అని తెలియజేశారు. పిల్లలు చిన్న వయసులోనే లక్ష్యాన్ని పెట్టుకుని ఆ లక్ష్యం కొరకు లక్ష్యసాధన చేసి పిల్లలు చదువుకొని ఉత్తీర్ణులై ఉన్నత స్థానం చేరుకోవాలని, అప్పుడే మాత్రమే తల్లిదండ్రులు సంతోషపడతారనితెలియజేశారు.ఈవిద్యాసంవత్సరంలోప్రతిభకనబరిచిన విద్యార్థులకుట్రోఫీలను,మోమెంటోలను అందించి వారిని అభినందించారు. కార్యక్రమంలోచైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, డైరెక్టర్ సాకేత్ రామ్, రాయలసీమ సీఈవో అనిల్ కుమార్, అనంతపురం జోన్ జెడ్ఈఓ రవివర్మ, ప్రిన్సిపల్బాలకృష్ణవైస్‌ప్రిన్సిపల్, హెచ్ఎం,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోన కన్వాశ్రమంలో విష్ణుదాసు స్వామి ఆరాధన కార్యక్రమం

కోన కన్వాశ్రమ అధ్యక్షులు దత్తానందగిరి స్వామి



**చెన్నేకొత్తపల్లి ఏప్రిల్ 21 మనంన్యూస్ :** ప్రకృతి అందాలతో ఆహ్లాద కరమైన వాతావరణంలో ఉన్న కోన కన్వాశ్రమము నందు నేటి నుండి 29-4-2025 వ తేదీ వరకు శ్రీ స్వామి విష్ణుదాసు స్వాముల వారి నాలుగవ ఆరాధన దినోత్సవం నిర్వహించ బడును. విష్ణు దాసు స్వామి ఉత్తర దేశాన జన్మించి చిన్నతనము నుండి ఆధ్యాత్మిక చింతనతో ఉంటూ సద్గురువుల చెంత చేరి వారి కృప వలన జ్ఞాన సిద్ధి పొంది సన్యాస ఆశ్రమ దీక్షను పొంది దైవ ప్రేరణచే 23వ ఏట పుట్టపర్తి సాయిబాబా దర్శనం కోసం వచ్చి భక్తాదుల ద్వారా కోన క్షేత్రమునకు 1975 వ సంవత్సరం చేరుకుని శ్రీ మాత అంజనాదేవి మానస పుత్రుడిగా ఆశ్రమ బాధ్యతలు తీసుకున్నారు. అక్కడే స్థిరపడి వందలాదిగా భక్తులకు ఆధ్యాత్మిక గురువు అయ్యారు. ఆరాధనా కార్యక్రమంలో భాగంగా భాగవత సప్తాహము నిర్వహించబడును. కోన కన్వాశ్రమం భక్తులు సహాయ సహకారాలతో దినదినాభివృద్ధి జరుగుతున్నది. ఈ కోన మల్లేశ్వర స్వామి, రుక్మిణి పాండురంగ స్వాముల కృపకు పాత్రులు కాగలరని స్వామి దత్తానందగిరి స్వామి తెలిపారు.

# కర్ణాటక మద్యం పట్టివేత

**రాయదుర్గం ఏప్రిల్ 21 మనంన్యూస్ :** డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ అనంతపూర్ వారి ఆదేశాల మేరకు సోమవారం కర్ణాటక అక్రమ మద్యం పై దాడులు నిర్వహించగా, దాడులలో భాగంగా మండలంలోని గ్రామదట్ల గ్రామం నందు అక్రమంగా కర్ణాటక మద్యం విక్రయిస్తున్న తలారి శారదమ్మ అనే మహిళను అదుపులోకి తీసుకొని ఆమె వద్ద నుండి మొత్తం 32 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు స్థానిక ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మహేష్ కుమార్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయదుర్గం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యం అమ్మిన, రవాణా చేసిన,శాఖా పరమైన చర్యలు,కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ దాడులలో ఎస్సై పవన్ సిబ్బంది హరి, సోము, లాలు, కవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ఒకే ఒక్క రాత్రిలో నిర్మాణం పూర్తయిన దేవాలయం...గోరంట్ల మాధవరాయ దేవాలయం

- మహా విష్ణువుకు అంకితమైన ఆలయంగా పేరుగాంచిన గోరంట్ల మాధవరాయ దేవాలయం
- ఈ ఆలయంలోని స్తంభాలపై రామాయణంలోని ఆసక్తికరమైన దృశ్యాలతో కూడిన మహా మండపం ఈ ఆలయానికి ప్రధాన ఆకర్షణ
- ఈ ఆలయంలోని మెట్ల బావిలోని నీరు చర్మవ్యాధులను(మాధవరాయ పొక్కులు) పోగొడతాయి
- గంభీరమైన ఆలయ గోపురం...సంక్లిష్టమైన శిల్పాలకు ప్రసిద్ధి.. శిల్పాలతో నిండిన చారిత్రక ప్రదేశం మాధవరాయ దేవాలయం



**గోరంట్ల ఏప్రిల్ 21 మనం న్యూస్ :** ఒకే ఒక్క రాత్రిలో నిర్మాణం పూర్తయిన దేవాలయం..మహా విష్ణువుకు అంకితమైన ఆలయం గోరంట్ల పట్టణంలోని మాధవ రాయ దేవాలయం... ఈ ఆలయంలో అన్నీ వింతలే ఈ ఆలయంలో అడుగు పెట్టిన సమయం నుండి అన్నీ అద్భుతాలే మన కంట పడుతాయి. ఇంతకు ఈ ఆలయం ఎక్కడ ఉంది.... ? ఆ విశేషాలు ఏమిటో....? " మనం " కథనంలో తెలుసుకుందాం... శ్రీ సత్య సాయి జిల్లాలోని గోరంట్ల పట్టణంలోని చిత్రావతి నది ఒడ్డున బస్టాండ్ సమీపంలో మహా విష్ణువుకు అంకితమైన ఆలయం మాధవరాయ దేవాలయం ఉంది.ఈ ఆలయం విజయ నగర సామ్రాజ్యానికి చెందిన నరసింహా సాలువ క్రీ.శ. 1354లో నిర్మించిన చారిత్రాత్మక మాధవరాయ ఆలయం ఈ ఆలయం జాతీయ ప్రాముఖ్యత కలిగిన కేంద్రంగా రక్షించబడిన స్మారక చిహ్నాలలో మొదటి స్థానంలో ఉంది. గోరంట్ల మాధవరాయ దేవాలయం మహా విష్ణువుకు అంకితం చేయబడిన ఆలయంగా పేరు గాంచగా.. విజయనగర శైలిలో నిర్మించబడింది. ప్రస్తుతం ఈ ఆలయం ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా నిర్వహణలో ఉంది. గోరంట్ల మాధవరాయ దేవాలయం చరిత్రలోకి వెళితే 1354లో విజయనగర సామ్రాజ్యం యొక్క రాజు నరసింహ సాళువ రాజవంశం సమయంలో ఈ ఆలయం నిర్మించబడినట్లు చరిత్ర చెబుతుంది.ఈ ఆలయ నిర్మాణం పూర్తిగా భిన్నమైన శైలిలో అద్భుతమైన భారీ యాలీస్ స్తంభాలతో కూడిన మహా మండపంలా కనిపిస్తోంది. అలాగే మండప స్తంభాలు మహా విష్ణువు యొక్క దాస అవతారం, ఇతర దేవతలతో కూడా చెక్కబడ్డాయి. ఈ మందిరం స్తంభంతో కూడిన అర్ధ మండపం ,గోడల లోపల చెక్కబడిన పైకప్పులతో ఉంటుంది. గర్భ గృహంలో మాదవరాయ భగవాడిని చిన్న చిత్రం ఇక్కడ ఉంది.ఈ ఆలయంలోని స్తంభాలపై రామాయణంలోని ఆసక్తికరమైన దృశ్యాలతో కూడిన మహా మండపం ఈ ఆలయానికి ప్రధాన ఆకర్షణ. ఆలయం ముందు ఉన్న పెద్ద మెట్ల బావి సమ్మేళనంలోని మరొక ఆసక్తికరమైన ప్రదేశం. 14వ శతాబ్దపు విజయనగర శైలిలో చిన్న పరిమాణంలో ఉన్న ఆలయం ఇదే కావడం విశేషం. ఇక్కడ మరో ఆకర్షణీయమైన విషయం ఏమిటంటే.. ముఖమంటపంపై చెక్కబడిన సింహ స్తంభాలు మనల్ని ఇట్టే ఆకర్షిస్తాయి. బయటి గోడలు సాదాసీదా గానూ, గోపురం అసంపూర్తి గానూ ఉన్నాయి. ఒక చిన్న మెట్ల బావి, గోడపై గణేశునితో, అపరిశుభ్రమైన, నిలిచిపోయిన నీటితో నిండి ఉంది. ఈ







మెట్ల బావిలోని నీటిని ఆది మంగళవారా లలో చర్మవ్యాధులు ( మాధవరాయ పొక్కులు ) ఉన్న చిన్న పిల్లలకు మూడు వారాలపాటు ఇక్కడికి వచ్చి పూజలు చేసి ఈ నీటితో పిల్లలకు తలస్నానం చేయిస్తే ఈ చర్మ వ్యాధులు నయం అవుతాయి. ఈ సాంప్రదాయం ఇప్పటికీ కొనసాగు తూనే ఉంది. ఈ ఆలయంలో ఉన్న మాధవరాయ బావిలో నీటికి ఇంతటి మహిమ ఉంది. ఆలయం లోని స్తంభాలపై ఉన్న పురాణ దృశ్యాల శిల్పాలు సగటు నైపుణ్యం కలిగి ఉంటాయి. గర్భగృహంలో ఒక చిన్న ప్రతిక్షేపణ విగ్రహం మాత్రమే ఉండగా, పైకప్పు చక్కని మూలాంశాన్ని కలిగి ఉంది. ఇది రక్షిత స్మారక చిహ్నం కాగా, ఈ ఆలయంలో ఎండాకాలం స్థానికులు, బయట ప్రదేశాల నుండి వచ్చిన వారు విశ్రాంతి తీసుకుంటూ ఉండడం విశేషం. జిల్లా గెజిట్ మరియు 1912 నాటి మైసూర్ ఎపిగ్రాఫికల్ రిపోర్ట్ ప్రకారం, ఈ ఆలయాన్ని విజయనగర సామ్రాజ్యంలోని సాళువ రాజవంశానికి చెందిన రాజు నరసింహ శక 1276 (క్రీ.శ. 1354) లో నిర్మించాడు. ఈ కాలంలో (క్రీ.శ. 1610 నుండి 1904 వరకు) ప్రధాన దేవత (మాధవరాయ స్వామి విగ్రహం) ముక్కు విరిగిపోవడంతో విగ్రహం పూజకు అనర్హమైంది. బ్రిటిష్ ప్రభుత్వం ఈ ఆలయాన్ని రక్షిత స్మారక చిహ్నంగా ప్రకటించింది.



ప్రధాన దేవత ముక్కును చెక్కడంతో, రోజువారీ ఆచారాలు ఆలయం నుండి తప్పించుకుం టున్నాయి.ఈ ఆలయంలో ఒక చిన్న మందిర గది, గోడలతో కప్పబడిన పెద్ద మధ్య హాలు, ముందు భాగంలో పెద్ద స్తంభాల మండపం ఉన్నాయి. భవనం యొక్క అత్యంత అలంకారమైన మరియు ఆసక్తికరమైన భాగం ముందు భాగంలో స్తంభాల వాకిలి. భారీ స్తంభాల యొక్క సాదా భాగాలు రామాయణం మరియు పురాణాల దృశ్యాలను సూచించే బాస్-రిలీఫ్ శిల్పాలతో అలంకరించబడ్డాయి. ప్రవేశ ద్వారాలు వైష్ణవ బొమ్మలతో గొప్పగా చెక్కబడ్డాయి. గర్భ గృహంలో మాధవరాయ భగవానుడి చిన్న చిత్రం ఉంది. ఆలయం యొక్క ఫాంట్‌లో పెద్ద మెట్ల బావి ఆవరణలో మరొక ఆసక్తికరమైన ప్రదేశం. చారిత్రక ప్రదేశం శిల్పాలతో నిండి ఉంది స్తంభాల మండపం దాని అనేక రాతి శిల్పాలకు ప్రసిద్ధి చెందింది. మాధవరాయ ఆలయం ఇప్పుడు ఒక చారిత్రాత్మక స్మారక చిహ్నంగా ఉంది గ్రామంలోని ఏ మూల నుండి చూసినా కనిపించే గంభీరమైన ఆలయ గోపురం మరియు నిర్మాణ విలువ కలిగిన ఆసక్తికరమైనసంక్లిష్టమైన శిల్పాలకు ప్రసిద్ధి చెందింది. ఆలయ విగ్రహం మరియు అనేక శిల్పాలు దండయాత్రల సమయంలో ధ్వంసమయ్యాయి కానీ అలంకరించబడిన మండపం ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉంది. ద్వారం (ప్రవేశ ద్వారం) లోపల కనిపించే చేపలు తాబేలుచెక్కడాలు ఈ ఆలయం ఒకప్పుడు మహావిష్ణువుకు అంకితం చేయబడిన ఆలయం అని సూచిస్తున్నాయి.

















# కూడేరు మధ్యాహ్న భోజనం వడ్డనపై మాటల యుద్ధం

**– అధికార పార్టీలోనే భిన్న స్వరాలు – స్కూల్ కమిటీ చైర్మన్ నేతృత్వంలో విద్యార్థులకు భోజనం ఏర్పాటు**

**కూడేరు ఏప్రిల్ 21 మనంన్యూస్ :** కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో సోమవారం అధికార పార్టీ నాయకులు వర్గాలుగా ఏర్పడి మధ్యాహ్న భోజనం చేసే విషయంలో ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. 2024 ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికలు జరిగి అధికారం చేపట్టిన నాటినుండి నేటి వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వ్యక్తులు కూడేరు హైస్కూల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి వడ్డించేవారు. చాలాకాలంగా మధ్యా హ్న భోజనం చేసే ఏజెన్సీ మారుస్తారంటూ ప్రచారం జరిగినప్పటికీ ఇంత కాలం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఓపికగా ఎదురు చూశారు. అయితే సోమవారం అధికార పార్టీ నాయకులు మూడు గ్రూపులుగా ఏర్పడి హై స్కూల్ వైపు దూసుకెళ్లి అక్కడ వంట చేస్తున్న మునుపటి ఏజెన్సీ నిర్వాహకుడు శ్రీకాంత్ గౌడ్‌ను నీవు వంట చేయించవద్దు అంటూ బయటకు పంపారు. అంతలోనే విద్యార్థులకు అన్నము పెట్టాల్సిన సమయం ఆసన్నం కావడంతో ఏజెన్సీ ఎవరికైనా రానీ కానీ, ప్రస్తుతం విద్యార్థినీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయదలచిన నేప థ్యంలో అధికార పార్టీకి చెందిన మసూద్ వలి అనే నూతన ఏజెన్సీ నిర్వా కుడిగా పేరు ప్రకటించారు. మండల విద్యాశాఖ అధికారి వద్ద ఆమోదం పొందినట్లు తెలిసింది. నూతన ఏజెన్సీ ఎప్పటినుండి విధులలోకి వస్తుందో తెలియదు కానీ, విద్యార్థులు ఆకలి బాధలు పడకూడదంటూ ప్రస్తుత స్కూల్ కమిటీ చైర్మన్ కస్తూరి రాము వంట మనసుల చేత వంట చేయించి విద్యార్థులకు భోజన వసతి కల్పించారు. ఇది అంతయు గౌరవ పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు జరిగినట్లు టిడిపి నాయకులు మాట్లాడుకుం టుండడం విశేషం. వైసిపి - టిడిపి రాజ కీయ పార్టీల నడుమ మధ్యాహ్న భోజనం ఏజెన్సీ పై ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంటున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎటువంటి సమస్య లేకుండా చూడాలని సిపిఎం, సిపిఐ, మాదిగ దండోరా, గిరిజన సమాఖ్య, మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు కోరారు.

## డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల హర్షనీయం

- ఎన్నికల హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం
- రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్



**సింగనమల ఏప్రిల్ 21 మనంన్యూస్ :** కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం హర్షనీయంమని, ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ లో చంద్ర బాబు పితామహుడు లాంటి వ్యక్తి అని రాష్ట్ర తెలుగు యువత మాజీకార్యదర్శి మాసూలు చంద్రమోహన్ అన్నారు, మెగా డీఎస్సీ విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కి కృతజ్ఞతలు తెలిపారు,గత ప్రభుత్వంలో మెగా డీఎస్సీ పేరుతో దగా చేశారని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు నాడు యువగలం పాదయాత్రలో మెగా డిఎస్సితో టీచర్లను నియామకం చేపడుతామని నారా లోకేష్ హామీ ఇచ్చారు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని 16,347 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయడం హర్షనీయమని మాసూలు చంద్రమోహన్ అన్నారు

## ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతం

66 మంది విద్యార్థులు హాజరు



**అగళి, ఏప్రిల్ 21 మనంన్యూస్:** స్థానిక ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష సోమవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ప్రశాంతంగా జరిగాయని డిపార్ట్మెంటల్ అధికారి చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 87 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరు కావలసి ఉండగా 66 మంది విద్యార్థులు మాత్రమే హాజరై 21 మంది విద్యార్థులు గైర్హాజరైనారని అన్నారు. ఈ పరీక్షలో డిపార్ట్మెంటల్ అధికారిగా మండల విద్యాధికారి చంద్రశేఖర్ నాయుడు, చీఫ్ సూపరింటెండెంట్ గా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ మహమ్మద్ జాఫర్ నిర్వర్తించారు వీరి పర్యవేక్షణలో ప్రశాంతంగా పరీక్షలు జరిగాయి. పరీక్షలు ముగిసిన వెంటనే జవాబు పత్రాలను ప్యాకింగ్ చేసుకొని జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి తీసుకెళ్లి అప్పచెబుతున్నట్లు తెలిపారు.ఈ పరీక్ష ఫలితాలు వారం రోజులలోపు వెలువడుతాయని ఎంఈఓ చంద్రశేఖర్ నాయుడు తెలిపారు.

## హ్యాండ్ బాల్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎంపిక

**పుట్టపర్తి ఏప్రిల్ 21మనంన్యూస్ :** కదిరిలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ఆదర్శపాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక అయినట్లు ప్రిన్సిపల్ రమేష్ బాబు తెలిపారు. పుట్టపర్తి మండలం జగరాజుపల్లి ఆదర్శ పాఠశాలలోనిలేఖనఓంశ్రీ ప రహన ఎంపికయ్యారు. వీరు త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారు.వీరి ఎంపిక పట్ల ప్రిన్సిపల్ రమేష్ బాబు,ఫిజికల్ డైరెక్టర్ అజీమ్ భాష విద్యార్థులను అభినందించి రాష్ట్రస్థాయిలో ఉత్తమప్రతిభకనబరిచిజాతీయస్థాయికిఎంపికకావాలని వారు ఆకాంక్షించారు.



# గోరంట్ల నారాయణ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

- జిల్లా కలెక్టర్ పబ్లిక్ గ్రీవెన్స్‌లో పిఎస్‌యు, ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘం నాయకులు వినతిపత్రం
- విద్యార్థినీలకు భద్రత లేని నారాయణ పాఠశాల గుర్తింపును వెంటనే రద్దు చేయాలి



**గోరంట్ల ఏప్రిల్ 21 మనం న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని నారాయణ పాఠశాలను గుర్తింపును రద్దు చేసి, పాఠశాలను సీజ్ చేయాలని సోమ వారం పుట్టపర్తి కలెక్టర్ ను గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కు విద్యార్థి సంఘం నాయకులుమంజుల నరేంద్ర, ఇడపాబత్తిని ప్రసాద్ వినతి పత్రం అందజేశారు. పొదనంతరం విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ స్కూల్ ప్రిన్సిపాల్ స్థాయిలో ఉన్న వ్యక్తి విధ్యా బోధన చేయాల్సినటువంటి వ్యక్తి స్కూల్ కరస్పాండెంట్ విద్యార్థినల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ విద్యార్థులను మానసికంగా, లైంగిక వేధింపులకు పాల్పడుతున్న నారాయణ పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మీపతి మీద పోక్సో కేసు కూడా నమోదయిందని, తండ్రి స్థానంలో ఉన్నటువంటి వ్యక్తి ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతూ విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేస్తున్నారని, గతంలో కూడా ఈయన ఈలాంటి ఆకృత్యాలు చాలా చేశాడని, అవి బయట పోకుండా మేనేజ్ చేశాడని, ఇలాంటి మనస్తత్వం ఉన్న వ్యక్తి పాఠశాల నడపటానికి ఆమోదయోగ్యం కాదని, అది యునుగాక లయోలా పాఠశాలను కూడా ఈ వ్యక్తి గుప్పెట్లో పెట్టుకున్నాడని, సరేనా కండిషన్ లేని బస్సులను నడుపుతూ ఎక్కడపడితే అక్కడ నిలిచిపోయే బస్సులను ఉపయోగిస్తున్నారని, అలాగే నారాయణ పాఠశాలను ప్రధాన రహదారి పక్కనే కమర్షియల్ బిల్డింగ్ లో నిర్వహిస్తున్నారని, ఆ యొక్క బిల్డింగ్ పాఠశాలకు ఏమాత్రం అనుకూలంగా లేదని, ఒక కమర్షియల్ బిల్డింగ్‌లో రెండు, మూడు అంతస్తుల లో నిర్వహిస్తున్నారని, ఏదైనా అనుకోని సంఘటన జరిగితే పిల్లలు బయటకు రావడానికి మెట్లు చాలా ఇరుకుగా ఉన్నాయని, చాలా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని. అటువంటి బిల్డింగు కు ఫైర్ అనుమతి ఇచ్చిన అధికారుల మీద చర్యలు తీసుకోవాలని, అలాగే



పాఠశాలకు పర్మిషన్ ఇచ్చిన విద్యాశాఖ అధికారుల మీద కూడా వెంటనే చర్యలు తీసుకోవాలని,. నారాయణ స్కూలు ను సీజ్ చేసి 2025 - 26 విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం లో పాఠశాల గుర్తింపు రద్దు చేసి వేరే పాఠశాలలో చేరాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నామని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ నారాయణ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని విద్యార్థి సంఘం నాయకుడుగా కోరుచున్నామని, లేని పక్షంలో పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ , శివ , వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# చీని రైతన్న నిన్ను ఆదుకునే నాధుడు ఎవరన్నా

– చీని రైతన్న నిన్ను ఆదుకునే నాధుడు ఎవరన్నా – రోజు రోజుకి దిగజారి పోతున్న చీని రైతు బతుకు

– రైతులకు అందని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తే అదే మాకు కోటితో సమానం అంటున్న రైతులు

– రోజురోజుకీ వెలుగులోకి వస్తున్న కొత్త వైరస్‌లు కొత్త మందులు – లక్షల్లోకి పోతున్న పంట పెట్టుబడి

**కూడేరు ఏప్రిల్ 21 మనంన్యూస్:** మండల పరిధిలోని కూడేరు ఉరవకొండ నియోజక వర్గం లోనే అత్యంత వెనుకబడిన మండలము అలాంటి కూడేరు అధికశాతం వ్యవసాయం మీద ఆధారపడి జీవనం సాగిస్తుంటారు.ఈ మండలంలో అధిక శాతం మంది చీని మామిడి వేరుశనగ పంటలు ఎక్కువగా సాగు చేస్తుంటారు.జై జవాన్ జై కిసాన్ అన్నది ఒక్కప్పటి మాట ప్రస్తుత పరిస్తుతులలో రైతుల పరిస్థితి దిన దిన గండం గా మారుతున్నాయి .కారణం పెరిగిన ధరలు పుట్టుకొస్తున్న కొత్త కొత్త పంట తెగుళ్ళు ఈ పరిస్థితి లన్నిటిని తట్టుకొని రైతు పంట కొత్త పెట్టే సరికి నిలకడ లేని ధరలు రైతులని మరింత అప్పుల ఉబిలోకి నెట్టుతున్నాయి.ఉదయం సూర్యోదయానికి ముందే నిద్ర లేచి దుక్కి దున్నీ విష ప్రాణాల మధ్య సావాసం చేస్తూ అనుక్షణం గాలిలో దీపం లో తన ప్రాణాన్ని పణంగా పెట్టి అడవి పందుల నడుమ బ్రతుకు పోరాటం చేస్తూ తనను నమ్ముకున్న కుటుంబం కోసం పగలనక రేయనక పగలు రాత్రి కంటికి నిద్రలేకుండా సమయ పాలన లేని కరెంటు ఎప్పుడు వస్తుందో తన పంటను అనుక్షణం చంటి బిడ్డల కాపాడుకుంటున్న రైతు బ్రతుకు ప్రస్తుతం ప్రమాద గంటికలు మ్రోగుతున్నాయి.ప్రజల సంక్షేమానికి ప్రభుత్వాలు వరాలు కురుపిస్తున్న ప్రజల వద్దకు వచ్చే సరికి అవి గీతలు కే పరిమితం అవుతున్నాయి.తప్ప ప్రజలకు లాభం చేకూర్చాలేకపోతున్నాయి.వాస్తవానికి



రైతుకు తను పండించిన పంటకు గిట్టు బాటు ధర వస్తే ఏ పథకాలు కూడా రైతుకు అవసరం లేదు.తను నమ్ముకున్న పంటకు గిట్టు బాటు ధర కలగకుంటే తను నమ్ముకున్న మట్టిలోనే కలిసిపోవాలానే నిర్ణయానికి రైతు తీసుకుంటున్నాడు.చీని మామిడి ధరలు స్థిరంగా లేక పోవటం తో భూమి ని నమ్మిన రైతు ప్రాణం తీసుకునే పరిస్తుతులు ప్రస్తుత పరిస్థితులు కలుగ చేస్తున్నాయి.కనీసం ప్రభుత్వం ఇప్పటికైనా ధరలు పెరేగేలా చూడాలని అవసరం ఐతే ప్రభుత్వాలే కొనుగోలు విధానము ప్రారంభిచటం చేస్తే రైతును ఆర్థిక పరంగా అభివృద్ధు చేసినవారు అవుతాం జై కిసాన్ జై జవాన్ అన్న పదానికి సార్థకం అయ్యేలా ప్రభుత్వాలు అభివృద్ధి కార్యక్రమాలు చెప్పట్టాలని ఆశిద్దాం.

## ఆర్‌డిటి సంస్థకు ఉపాధ్యాయుల ఔదార్యం




**గోరంట్ల ఏప్రిల్ 21 మనంన్యూస్ :** ఆర్‌డిటి సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఐఎఫ్ఐ ( ఇండియా ఫర్ ఇండియా ) కార్యక్రమంలో భాగంగా మలసముద్రంగ్రామపంచాయతీపరిధిలోని కోరేవాండ్లపల్లి, బూదిలివాండ్లపల్లి, మలసముద్రం, జక్కసముద్రం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమ వంతు సహాయంగా తమ యొక్క నెలవారి జీతం నుండి ప్రతి నెలా ఒక్కొక్కరు 500 నుండి 200 చొప్పున మినహాయించుకోవాలని ఆర్‌డిటి సంస్థ ప్రతినిధులకు మినహాయింపు పత్రాలను నింపి అందజేసారు. అనంతరం ఐ ఎఫ్ ఐ డైరెక్టర్శ్రీనివాసులుమాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవాభావాన్ని కొనియాడారు

## భవన నిర్మాణ కార్మికుల ధర్నాను జయప్రదం చేయండి


**సోమందేపల్లి టౌన్ ఏప్రిల్ 21 మనంన్యూస్ :** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరుతూ ఈనెల 24న కలెక్టర్ కార్యాలయాల వద్ద చేపడుతున్న ధర్నాను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంగం పెనుగొండ నియోజకవర్గ కన్వీనర్ కొండవెంకటేశ్ పిలుపునిచ్చారు. సోమవారం వాల్మీకి సర్కిల్లో భవన నిర్మాణ కార్మికుల తో కలసి కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ ధర్నాలకు పెద్ద ఎత్తున కార్మికులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు రవి, నాగరాజు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.



# లక్షకు మూడు రోజులకి రూ.2 వేల వడ్డీ



**అనంతపురం అగ్రికల్చర్ ఏప్రిల్ 21 మనంన్యూస్ :** అనంతపురం జిల్లాలో అధిక వడ్డీ వ్యాపారుల వేధింపులు తాళలేక నిత్యం ఆత్మహత్యలు జరుగుతూనే ఉన్నాయి. రైతులు, తోపుడు బండ్లు, చిన్న చిన్న వ్యాపారుల రక్తం తాగుతున్న అనధికార కాల్ మనీ, దిన వడ్డీ, వారం వడ్డీ, అధిక వడ్డీ వ్యాపారుల వేధింపులకు అనేక మంది బలవుతూనే ఉన్నారు. అనంతపురం జిల్లా పెద్దవడుగూరులో దారుణం చోటు చేసుకుంది. అధిక వడ్డీ వ్యాపారులు ఎస్.మహమ్మద్ రఫీ, మౌలాలి అప్పు తిరిగి చెల్లించలేదని శనివారం విరుపాపురం గ్రామానికి చెందిన దొమ్మర ఆదినారాయణపై దాడి చేయడం మండలంలో కలకలం రేపింది. దాడి చేసిన ఈ ఇద్దరిపై చర్యలు తీసుకోవాలని ఆదినారాయణ సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి అనంతపురం జిల్లా కేంద్రంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్పీకి మొరపెట్టుకున్నారు. లక్ష రూపాయలకు మూడు రోజులకు రూ.2000 ప్రకారం, రెండు లక్షలకు ప్రతి మూడు రోజులకు రూ.4000 వడ్డీ చెల్లించినట్లు ఫిర్యాదులో ఆదినారాయణ పేర్కొన్నాడు. ఈ విధంగా దాదాపు మూడు నెలలు, మూడు రోజులకు ఒకసారి 4000 చెల్లించినట్లు ఆదినారాయణ ఫిర్యాదులో తెలిపాడు. మూడు రోజుల వడ్డీ చెల్లించడం సాధ్యం కాకపోవడంతో న్యాయస్థానాన్ని ఆచరించినట్లు ఆదినారాయణ తెలిపాడు. దీంతో అధిక వడ్డీ వ్యాపారి మహమ్మద్ రఫీ, మౌలాలి దాడి చంపుతామని యూనియన్ బ్యాంక్ వద్ద తీవ్రంగా దాడి చేసినట్లు ఆదినారా యణ విలేకరులకు తెలిపారు. వీరి దాడిలో తీవ్రంగా గాయపడినట్లు ఎస్పీ కార్యాలయం ఎదుట ఆదినారాయణ దుస్తులు విప్పేసి విలేకరులకు చూపించారు. వీరు వేధింపులు తట్టుకోలేక గతంలో ఆత్మహత్య ప్రయత్నం చేసినట్లు ఆదినారాయణ, అతని భార్య తెలిపారు రఫీ నుంచి తన భర్తకు ప్రాణహాని ఉందని ఆదినారాయణ భార్య కన్నీటి పర్యంతమయ్యారు. అప్పు కట్టి చనిపో అని రఫీ మాట్లాడినట్లు ఆదినారాయణ, అతని భార్య తెలిపారు.


GOVERNMENT GENERAL HOSPITAL
ANANTHAPURAMU.

Department of ____

MLC | AR | YSR AROGYASRI | NON - YSR AROGYASRI

DISCHARGE CARD

Name : ____

Address : ____

Age : ____ Sex : ____

I.P. Reg. No. : ____

DOA : ____

DOS : ____

DOD : ____

# టిడిపి కార్యకర్త మృతి నివాళులర్పించిన నాయకులు



**అనంతపురం ,ఏప్రిల్ 21 మనంన్యూస్ :** నగరంలోని రాజీవ్ కాలనీ పంచాయతీ పరిధిలో మరాఠీ కాలనీ వాసి అయిన ఆదివాసి సాగర్ సోమవారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు రైలు కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాజీవ్ కాలనీ టిడిపి నాయకులు సాగర్ ఇంటి వద్దకు వెళ్లి ఆయన భౌతికకాయాన్ని పూలమాలవేసి సందర్శించి. సాగర్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని అధైర్య పడవద్దని సాగర్ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దగ్గుపాటి రాజప్ప,శ్రీరాములు, అవుకు హరి ,శోభా, సాదిక్ వలి, ధనమూర్తి ,రామకృష్ణ ,కృష్ణమూర్తి ,దాదా పీర్ ,డిష్ గోపాల్, బాబు, టైలర్ గోపాల్ ,నారాయణస్వామి తదితరులు ఉన్నారు.

# ఈ నెల 24న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

## సిఐటియు భవన నిర్మాణ ఇతర కార్మిక సంఘం

**గోరంట్ల ఏప్రిల్ 21 మనంన్యూస్ :** గోరంట్ల మండల కేంద్రంలో భవనం నిర్మాణ ఇతర కార్మికులతో కలిసి ఈనెల 24వ తేదీన కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం ( సిఐటియు ) మండల అధ్యక్షులు ముద్దల వెంకట రమణ ప్ప అధ్యక్షతన కరపత్రాలు విడుదల చేసారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశు లు , జిల్లా నాయకులు కంబా లప్ప రవి లు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం భవనం మరియు ఇతర నిర్మాణ కార్మికులకు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు. సంవత్సరం పూర్తవుతున్న ఇంతవరకు బిల్డింగ్ నిర్మాణరంగ సంక్షేమ బోర్డును పునరుద్ధరించకపోగా అనేకమార్లు నాయకులు , సంఘాలు మంత్రులు , ముఖ్యమంత్రులు దృష్టికి తీసుకెళ్లిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. సంక్షేమ బోర్డు పునరుద్ధరణ పై ఊసే లేదు. భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన



జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్మాణ రంగ కార్మికుల పట్ల కూటమి ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ సంక్షేమ బోర్డు పునరుద్ధరణకై జరుగుతున్న ధర్నా , నిరసన కార్యక్రమంలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి , మహమ్మద్ , నాగరాజు , నారాయణ స్వామి , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీలోకి చేరిన కమల్ బాషా

**గోరంట్ల ఏప్రిల్ 21 మనంన్యూస్ :** గోరంట్ల మండల సీఐటీయూ కన్వీనర్ కమల్ బాషా సీపీఐ జిల్లా కార్యాలయంలో సోమవారం ఏఐటీయూసీలోకి చేరారు. సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ కమల్ బాషాకు ఏఐటీయూసీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ.. శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మిక సమస్యలు పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకత, వృత్తి నైపుణ్యంతో పని చేయాలి



**– విఐపి సిఫార్సు లేఖలు, ఉన్నతాధికారుల డిఓ లెటర్ లపై సరైన చర్యలు తీసుకోవాలి – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

**అనంతపురం, కలెక్టరేట్ ఏప్రిల్ 21 మనం న్యూస్ :** విఐపి సిఫార్సు లేఖలు, ఉన్నతాధికారుల డిఓ లెటర్‌లపై సరైన విధమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో పెండింగ్‌లో ఉన్న విఐపి సిఫార్సులు మరియు విజ్ఞతలు, ఉన్నతాధికారుల డిఓ లెటర్ లు, తదితర అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విఐపి సిఫార్సు లేఖలు, ఉన్నతాధికారుల డిఓ లెటర్లు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామంలో పర్యటించి ఇచ్చిన హామీలు, మంత్రి నారా లోకేష్ పాదయాత్ర హామీలు, తదితర వాటికి సంబంధించి సామరస్యంగా, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని, అందుకు సంబంధించిన ఎప్పటికప్పుడు అప్డేట్ లను తెలియజేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. ఆయా లేఖలకు సంబంధించి ప్రణాళిక ప్రకారం లోతుగా పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలన్నారు. ఉన్నతాధికారులకు పంపించాల్సి నవి వెంటనే పంపించాలన్నారు. ఇందులో ఏమైనా సున్నితమైన సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని, సమస్యల పరిష్కారంలో నిబంధనలు పాటించాలన్నారు. ఆయా లేఖలు, సమస్యలకు సంబంధించి ఈ ఫైల్ నెంబర్లను ఇవ్వాలన్నారు. జిల్లా అధికారులు పారదర్శకత, వృత్తి నైపుణ్యంతో పని చేయాలన్నారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చిందని, దీనికి సంబంధించి ముందుకు తీసుకుని వెళ్లేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిఈఓనిఆదేశించారు. నియోజకవర్గ వారిగా డెవలప్మెంట్ ప్లాన్ ని తయారు చేయాలన్నారు. వేసవి నేపథ్యంలో చలివేంద్రాలను అవసరమైన చోట ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, శాశ్వత ఆర్ఓ వాటర్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ అశోక్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ బాలరాజు, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డిపిఓ నాగరాజు నాయుడు, జడ్పి సిఈఓ రామచంద్ర రెడ్డి, సర్వే ఏడి రూప్ల నాయక్, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిటిడబ్ల్యువో రామాంజనేయులు, డిఈఓ ప్రసాద్ బాబు, డిటిసి వీర్రాజు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డ్వామా పిడి సలిం భాష, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్సీ శేషాద్రి శేఖర్, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, జిల్లా రిజిస్టర్ భార్గవ్, స్కిల్ డెవలప్మెంట్ అధికారిప్రతాప్ రెడ్డి, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం, డిసిఓ అరుణకుమారి, హౌసింగ్ పిడి శైలజ, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, హెచ్ఎల్సి ఎస్ఈ రాజశేఖర్, మైన్స్ డిడి వెంకటేశ్వరరావు, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, ఎన్ఐసి డిఐఓ రవిశంకర్, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియజుద్దీన్, ఆయాశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి



**- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**పుట్టపర్తి, ఏప్రిల్ 21 మనంన్యూస్** : జిల్లాలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమా నంతరం ఉల్లాస్ కార్యక్రమం కింద జిల్లా స్థాయి కమిటీ కన్వర్జెన్స్ సంబంధించిన పలు అంశాలను జిల్లా కలెక్టర్ సూచించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం కింద స్వయంసహాయకబృందం (ఎస్. హెచ్. జి) సభ్యులు, వంటవారు, సహాయకులు, ప్రభుత్వ రాత్రి వాచ్మెన్, ప్రభుత్వ సహాయక పాఠశాలలు, అంగన్వాడీ సహాయకులు/ ఆయాలు మరియు ఎన్ఆర్ఈజీఎస్ కార్మికులలో క్రియాత్మక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత డిజిటల్ అక్షరాస్యత సాధిం చడంపై దృష్టి సారించి ఈ కార్యక్రమం విమాత్నంగా అమలు చేయబడు తోందన్నారు. 2025-26లో జిల్లాలో మొత్తం 33 749మందికి సాక్షరత తీసుకురావాలని లక్ష్యం నిర్దేశించడం జరగగా, అందుకు అనుగుణంగా లక్ష్యాన్ని చేరుకునేందుకు చర్యలు తీసుకోవా లన్నారు. కొన్నిచోట్ల మహిళలు సంతకం పెట్టలేని పరిస్థితి ఆయా సంఘాల్లో ఉందని, వారు సంతకం పెట్టేలా, చదవగలిగేలా చూడాలన్నారు. ఉల్లాస్ కార్యక్రమం కింద ఈనెల 16వ తేదీ నుంచి ఆరు రోజులపాటు సర్వే మొదలు పెట్టి నిరక్షరాస్యులను గుర్తించాల్సి ఉందని, సర్వే చేపట్టడంపై దృష్టి పెట్టాలన్నారు. మే 5వ తేదీ నుంచి సెప్టెంబర్ వరకు అక్షరాస్యత నేర్పించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ సారథి , పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, డి ఆర్డిఏ పిడి నరసయ్యఅడల్ట్ ఎడ్యుకేషన్ డిడి ఆంజనేయులు,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు



# గోటుకూరు గ్రామంలో వంక పొరం భూమి ఆక్రమణపై నిగ్గు తెలుస్తాం

**అక్రమణాలనుండి తప్పించి ఆ స్థలంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తాం - మండల ఇన్చార్జ్ తహశీసిల్దార్ మహబూబ్ బాషా**

**(కూడేరు) ఏప్రిల్ 21(మనం న్యూస్) :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల పరిధిలోని గోటుకూరు గ్రామంలో సర్వే నెం. 64లో 1.88 ఎకరాల వంకఫోరం భూమి ఆక్రమణ పై దినపత్రికలో రావడంపై కూడేరు మండల ఇన్చార్జి తహశీసిల్దార్ మహబూబ్ భాష స్పందించారు. గోటుకూరు గ్రామంలో సర్వే నెం. 64లో 1.84 వంక ఫోరం, రస్తాభూమిపైపూర్తి విచారణ జరిపి,ఆ భూమిలో ఏవైనా మొక్కలు. ఆక్రమణలు జరిగింటే కచ్చితంగా వాటిని తొలగించి ప్రభుత్వం స్వాధీనం చేసుకొనిఅధికారి కంగాఆభూమిపైప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయిస్తామన్నారు,1.84 ఎకరా భూమి రెవిన్యూ రికార్డుల్లో వంక ఫోరంరస్తాభూమిగా ఉందని, ఎవరికి ఎలాంటి సాగు పర్మిషన్లు, అనుమతులు లేవని,ఎవరైనా ఈ స్థలంను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, గతంలో రెవెన్యూ అధికారులు పొరపాటుగా భావిస్తున్నా మని, కూడేరు మండలఇంచార్జ్, తహ శీసిల్దార్,మహబూబ్ బాషా తెలియజేశారు.



# ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి ఘన సన్మానం

**హిందూపురం టౌన్ ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** హిందూపురం పట్టణంలోసువర్ణ భారతి జూనియర్ కళాశాలలో విద్యనభ్యసించి2024-2025 విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కుల సాధించిన వి ఉదయ్ కుమార్ కు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా లేపాక్షి మండలం ఉప్పరపల్లి గ్రామం వ్యవసాయ కుటుంబానికి చెందిన నాగమణి. విజయ్ కుమారుల ఏకైక కుమారుడు ఉదయ్ కుమార్ ప్రాథమిక విద్యాభ్యాసం నుండి మంచి క్రమ శిక్షణతో విద్యా భివృద్ధిలో ముందుండేవాడు. ఈ



నేపథ్యంలో సువర్ణ భారతీ కళాశాలలో ఇంటర్మీ డియట్ లోసీ ఈసీ గ్రూపులోప్రవేశం గావించారు అధ్యాపకులు చెప్పే పాఠలు శ్రద్ధ భక్తితో విని వాటిని తమ విద్యా పరిజ్ఞానంతో మలుచుకొని కళాశాలలో నిర్వహించే ప్రతి టెస్ట్ లో మంచి మార్కులు సాధిస్తుండేవారు.ఇందులో భాగంగానే ప్రభుత్వం నిర్వహించిన పరీక్షల్లో1000 మార్కులు కు గాను928 మార్కులో సాధించి పూలకుంట క్యాంపస్ లో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్స్ నీలకంఠ రెడ్డి. అనిల్ కుమార్. ప్రిన్సిపల్ రవీంద్ర రెడ్డి చేతుల మీదుగా అత్యధిక మార్కులు సాధించిన వి ఉదయ్ కుమార్ కు శాలువా కప్పి మెమెంటో అందించి. అభినందించారు . భవిష్యత్తులో ఉన్నత విద్యాభ్యాసం గావించి అభివృద్ధి చెందాలని కళాశాల యాజమాన్యం ఆకాంక్షించారు.

# వాణి ఇంగ్లీష్,మీడియంస్కూల్ ఆఫ్ లెర్నింగ్ వార్షికోత్సవ వేడుక ఆహ్వానం...

**భగవతి శివ రావు కళ్యాణ మండపం వేదిక - ముఖ్య అతిథులుగా సిఐ రాజు, ఎంఈఓ మహమ్మద్ గౌస్, సాయి కృష్ణ-2**

**కూడేరు ఏప్రిల్ 21 మనంన్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని శ్రీ వాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ 23తేదీన పాఠశాల వార్షికోత్సవాలు వేడుకగా మండల కేంద్రంలోని భగవతి శివరావు ఫంక్షన్ హాల్ యందు ఘనంగా నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ హేమావతి తెలియ జేశారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు, మండల విద్యాధికారి మహమ్మద్ గౌస్, ఎంఈఓ సాయి కృష్ణ-2 ను ఆహ్వానాన్ని అందజేసినట్లు తెలిపారు, ప్రతి సంవత్సరం లాగే వార్షికోత్స కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని వార్షికోత్సవంలో భాగంగా విద్యా సంవత్సరం ఆఖరిలో విద్యార్థిని, విద్యార్థులతో కలిసి విద్యకు సంబంధించిన అంశాలతో పాటు , విద్యార్థి, విద్యార్థినీల యొక్క



క్రమశిక్షణ, విద్య నైపుణ్యం తో పాటు విద్యార్థులు యొక్క ప్రతిభను కనబడచడానికి, అలాగే ఉత్తమ విద్యా బోధనలు ఏ పద్ధతి ద్వారా విద్యా పఠనాన్ని అవలంబిస్తే భవిష్యత్తులో విద్యార్థి ,విద్యార్థినీలు మంచి విద్య అన్ని రంగాలలో స్థిరపడే విధంగా పాఠశాల యాజమాన్యం క్షేత్రస్థాయిలో విద్యార్థి విద్యార్థిలకు క్రమశిక్షణ ఉత్తమ విద్యా బోధనను అందిస్తూతర్ఫీదు నిస్తూ విద్యకు సంబంధించిన సాంస్కృత కార్యక్రమాలతో పాటు విద్యార్థి విద్యార్థినీలు విద్యా సంవత్సరం ఆఖరికి విద్యార్థుల యొక్క ప్రతిభను కనబరుస్తూ ఉల్లా సంగా నూతన విద్యా సంవత్సరంలో అడుగుపె డుతున్న సందర్భంగా ప్రశాంతతను చేకూర్చే విధంగా శివరావు కళ్యాణమండపం వేదికగా 23వ తేదీన పెద్ద ఎత్తున వార్షికోత్సవ వేడుకను నిర్వహిస్తున్నట్లు పాఠశాలకరెస్పాండెంట్హేమావతి తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి విద్యార్థి, విద్యార్థిని తల్లిదండ్రులుకూడా హాజరవుతున్నట్లు అదేవిధంగా వార్షికోత్సవానికి అందరూ ఆహ్వానితులేనని 23న జరిగే వార్షికోత్సవాన్ని వీక్షించి విజయవంతం చేయవలసిందిగా శ్రీ వాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ హేమావతి కోరారు.

# అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేతన్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన వినుతులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని శాఖలు హెచ్ఓడిఎస్ నెలవారీ కార్యాచరణ ప్రణాళిక నివేదికలు ఇప్పటికే సిద్ధం చేయబడ్డాయి. నెలవారీ కార్యాచరణ పాయింట్ నివేదికలు ఇప్పటికే లక్ష్యాలను నిర్దేశించాయి. లక్ష్యాలను సాధించడంలో ఏవైనా సమస్యలు ఉంటే, ఆయా శాఖలకు సంబంధించిన విజయవాడ లో ఉన్న ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్యలు పరిష్కరించవలసిందిగా తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు పాఠశాల శాఖ విద్యా ఆధ్వర్యంలోఈ నెల 23వ తేదీలోపు నమోదు డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించండి. 5o సంవత్సరాల వయస్సు గల పిల్లలను పాఠశాలల్లో చేర్పించండి.మీ మండలాల్లోని పాఠశాలల నమోదు మరియునమోదులక్ష్యాలనుమెరుగుపరచడానికి అన్ని మండల ప్రత్యేక అధికారులు నమోదు డ్రైవ్లో పాల్గొనాలి. జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటించి నప్పుడు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలపై సమగ్ర నివేదికలు రేపటి లోపల సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆదేశించారు. బిపిఎల్ విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి, తద్వారా వారు ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశం పొందవచ్చు. తెలిపారు.సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన వినతలు... ఎం వి వెంకటేష్ హిందూపురం పట్టణంలోని, ముక్కిడి పేట నివసించుచున్నాను. ఇంటి స్థలం మంజూరు చేయవలసిందిగా వినతుల అందజేశారు, కుట్నూరు గ్రామ పొలం సర్వేనెంబర్ నందు 21/3 నందు ఇల్లు మంజూరు చేయవలసిందిగా వినతుల అందజేశారు..ధర్మవరం మండల పరిధిలోని మూడు బావుల సమీపంలో ఎజాంమెంట్ భూమి.1.9 సెంట్లు భూమి, మా భూమి ప్రక్కన ఉన్న వారు ఆక్రమించుకొన్నారు. మా భూమిని సర్వే చేయించి పట్టాదారు పాస్ బుక్ ను మంజూరు చేయాలని కోరుతూ అర్జీని జిల్లా కలెక్టర్ కు అందజేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పలు సమస్యలతో కూడిన అర్జీలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ శాఖ %జీణ% జెడి పద్మావతి, ఏపీఎంఐపీ పిడి సుదర్శన్, సిపిఓ విజయ్ కుమార్, ల్యాండ్ సర్వే ఏడి విజయశాంతి భాయ్, ఎల్ డి ఎం రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, డిసిహెచ్ఓ తిపేంద్ర నాయక్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ శాఖ అధికారి రామకృష్ణ ఆర్డబ్ల్యూఎస్ ఎస్సి ఈ మల్లికార్జునయ్య, జెడ్ ఎమ్ సహాని సోని, గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్, సుధాకర్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ, ఫిరోజ్ బేగం , ఐసిడిఎస్ పిడి ప్రతినిధి స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరి కిరణ్, ఎస్ సిపిఆర్ మురళి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి సహదేవ, ఆర్ అండ్ బిఎస్సి ఈ సంజీవయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కనీస సౌకర్యాలు కల్పంచని పెట్రోల్ బంకులు, నిద్రావస్థలో సంబంధిత అధికారులు

**గుత్తి రూరల్ ఏప్రిల్ 21 మనంన్యూస్** : గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని పెట్రోల్ బంక్ ల యందు కనీస సౌకర్యాలు ఎర్పాటు చేయకుండా అడిగిన వారికి పెట్రోల్ బంక్ యాజమాన్యం నిర్లక్ష్యం సమాధానం చెబుతురని పెట్రోల్ వియోగా దారులు వాపోతున్నారు. ఈ విషయం పై చుట్టాం చూపుగా సంబధిత అధికారులు పెట్రోల్ బంక్ లను తనిఖీలు నిర్వహిస్తున్నారని, అధికారులు నిద్ర వస్తలే వున్నారని వినియోగదారులు తేలియజస్తున్నారు. అంతే కాకుండా ఒక్క లీటర్ పెట్రోల్ కు 5 నుంచి 8 పాయింట్లు తక్కువగా వేయడం జరుగుతున్నదని అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అవినీతిని అరికట్టాలని వియోగదాలు తెలియజేస్తున్నారు. పెట్రోల్ బంక్ కంపెనీల నియమ నిబంధనలు పాటించాకుండా పెట్రోల్ బంక్ నందు మరుగుదొడ్లుకు తాళాలు వెయ్యడం, సరైన నీటి వసతులు ఎర్పాటు చేయక పోవడం, పని చేయని గాలి మిషన్ ఎర్పాటు చేయడం ఇలా ఎన్నో అవక తావకాలకు పాల్పడుతున్నారని వియోగదారులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంభంధిత అధికారులు చర్య తీసుకోవాలని తెలియజేస్తున్నారు.

